


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 193 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 21 నవంబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# రాష్ట్రం గజగజ



- బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం!
- సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా
- ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత
- రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి
- 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- 24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్
- కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి

హైదరాబాద్

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం - మిగతా3లో



## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన

- పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక అడుగు
- భారత్‌కు రష్యా నుంచి కీలక సైనిక ఆఫర్
- సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీకి సంసిద్ధత
- పుతిన్ భారత పర్యటనకు ముందే కీలక పరిణామం



## పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు

- రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు
- ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్
- ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం
- ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వినతి

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు - మిగతా3లో



## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు

- 'బిల్లుల' అంశంపై సుప్రీం కీలక తీర్పు
- గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి.
- గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు
- కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు
- కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడి



## అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడిపై మరో ఫ్రాడ్ కేసు

- టెర్రర్ ఫండింగ్‌తో సంబంధాలు
- టెర్రర్ ఫండింగ్ కేసులో అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అరెస్ట్
- నకిలీ అక్రిడిటేషన్‌తో రూ.415 కోట్లు వసూలు చేశారని ఈడీ ఆరోపణ
- తాజాగా భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదు
- 24 ఏళ్ల నాటి చిట్ ఫండ్ కేసులోనూ నిందితుడిగా సిద్ధిఖీ
- డిసెంబర్ 1 వరకు ఈడీ కస్టడీకి జావేద్ సిద్ధిఖీ

# కడియం, దానంకు స్పీకర్ మళ్లీ నోటీసులు



- అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ స్పష్టం
- కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు
- తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్న స్పీకర్
- ఈరోజుతో 8 మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై పూర్తి కానున్న విచారణ
- ఈ నేపథ్యంలో ఇద్దరికి మరోసారి నోటీసులు జారీ చేసిన స్పీకర్

హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ స్పష్టం చేశారు. అయితే, గతంలో ఇచ్చిన నోటీసుకు ఆయన సమాధానం ఇవ్వడానికి సమయం కావాలని కోరడంతో దానం నాగేందర్ మరో నోటీసును స్పీకర్ నుంచి అందుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి - మిగతా3లో

# వారంలో షెడ్యూల్




- సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడంటే..?
- తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధం
- వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు
- ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు
- డిసెంబర్ 15 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

హైదరాబాద్

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు రూపొందించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎలక్షన్ కమిషన్ తాజాగా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించింది. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా, ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని కలెక్టర్లకు ఈ సందర్భంగా కఠిన సూచనలు జారీ చేసింది. ఇటీవలే కేబినెట్ భేటీలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన - మిగతా3లో



## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్

- హాజరైన మోదీ, చంద్రబాబు
- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

# కేటీఆర్‌కు బిగ్ షాక్



- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి
- ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌పై ఛార్జ్‌షీట్ వేసేందుకు ఏసీబీకి గవర్నర్ అనుమతి
- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లేఖ
- ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే.

హైదరాబాద్

తెలంగాణలో ఫార్ములా ఈ-కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. దీంతో, ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌పై ఛార్జ్‌షీట్ వేసేందుకు ఏసీబీకి గవర్నర్ అనుమతి లభించినట్టు అయ్యింది. అయితే, కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో తాజాగా గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కాగా, ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ - మిగతా3లో

# అవినీతి అధికారులపై ఏసీబీ అధికారుల నజర్

పలు శాఖల అధికారులపై దృష్టి..
ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్న జంకని ప్రభుత్వ ఉద్యోగులు..
అక్రమ సంపాదనకు అడ్డాగా మారుతున్న పలు ప్రభుత్వ శాఖలు..
అవినీతి సొమ్ము కోసం అధికారులు తహతహలాడటం విడ్డూరం..
పైసలు లేనిదే కాని పనులు..వెనక్కి తగ్గని అవినీతి అధికారులు..
అవినీతి అధికారులపై ఏసీబీ నజర్..







ఎటు చూసినా అవినీతిమయం..చేయి తడిపితేనే పనులు జరుగుతున్న పరిస్థితి అన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది.ఇటీవల వివిధ శాఖల్లో అవినీతి అధికారులు ఏసీబీకి దొరికిపోతున్నప్పటికీ ఎటువంటి భయం లేకుండా అధికారులు అవినీతికి పాల్పడుతూనే ఉన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి విచ్చలవిడిగా పెరుగుతుండటంతో గతంలో ఎన్నడు లేని విధంగా ఏసీబీ అధికారులు తమ దూకుడు ప్రదర్శిస్తూ అవినీతి అధికారుల భరతం పడుతున్నారు.

**చేగుంట,నవంబర్20(సూర్యరేఖ)** కొన్ని ప్రభుత్వ శాఖలు అవినీతికి అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.పలు ప్రభుత్వ కార్యాలయాలలో దాడులు జరుగుతున్నా...కొందరు ప్రభుత్వ అధికారులు పట్టుబడుతున్నా..వివిధ శాఖల్లో అవినీతి ఆగని పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానంగా కొన్ని శాఖల్లో అవినీతి మితిమీరిపోయిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**-హెచ్చరికలు వస్తున్నా..**

ప్రభుత్వం నుండి ఎన్ని హెచ్చరికలు వచ్చినా అవినీతికి అడ్డుకట్ట వేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రధాన శాఖల్లో అవినీతి పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికే అనేక ప్రాంతాల్లో అవినీతిపరులైన అధికారులపై అనేకమంది ఫిర్యాదులు చేశారు.చిన్న పని కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే చేయి తడపంది పనులు జరగని పరిస్థితి ఏర్పడింది.లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నప్పటికీ అవినీతి సొమ్ము కోసం అధికార యంత్రాంగం తహతహలాడటం విడ్డూరంగా ఉంది.

**-అవినీతి ఊడల శాఖలివే..**

రాష్ట్రవ్యాప్తంగా గతంలో అనేక స్వచ్ఛంద సంస్థలు సర్వేలు నిర్వహించిన నేపథ్యంలో ఎక్కువగా అవినీతి ఉన్న శాఖలను గుర్తించారు.రెవిన్యూశాఖ, రిజిస్ట్రేషన్ శాఖ,పంచాయతీ శాఖ,రోడ్డు భవనాల శాఖ,ఇరిగేషన్ శాఖ,విద్యుత్ శాఖ,రవాణాశాఖ, విద్యా శాఖలో అవినీతి ఎక్కువగా ఉందని గుర్తించారు.ఈ శాఖలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించవలసిన అవసరం ఉంది.

**-పైసలు లేనిదే కాని పనులు..**

రెవెన్యూశాఖలో అనేక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వెళ్తే దళారుల ప్రమేయం లేకుండా పనులు జరగని పరిస్థితి కనిపిస్తుంది.కార్యాలయంలో క్రింది స్థాయి నుండిపై స్థాయి అధికారుల వరకు అవినీతి పెరిగిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు.విద్యుత్ శాఖలో కనపడని అవినీతి రాజ్యమేలుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల నుండి విద్యుత్ పోల్ ఏర్పాటు,మీటర్ల ఏర్పాటు తదితర పనుల కోసం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీశాఖలో అవినీతికి అంతే ఉండని పరిస్థితి ఏర్పడింది.అనేకమంది పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే భయపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.జనన,మరణ ధ్రువీకరణ పత్రాల నుండి అనేక పనులకు పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించుకోవలసిందేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణాశాఖలో అవినీతి ఏజెంట్లు ద్వారా గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతుంది. పాఠశాలలకు ఫిట్నెస్ లేని బస్సులు నడపాలంటే చేయి తడపాల్సిందే.

**వెనక్కితగ్గని అవినీతి అధికారులు..**

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారులపై దాడులు జరుగుతున్నప్పటికీ అవినీతి అధికారులు వెనక్కుతగ్గని పరిస్థితి కనిపిస్తుంది. ప్రతిరోజు ఏదో ప్రాంతంలో అవినీతి అధికారులు దొరికిపోతున్నారు.అనేక ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి తిమింగలాలకు అడ్డాగా మారుతున్నాయి. గత కొంతకాలంగా అనేక శాఖలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి అనేకమందిని పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది అవినీతిపరులైన అధికారులపై సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేశారు. ఇటీవల జరిగిన అనేక సంఘటనలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

**-అవినీతి అధికారులపై ఏసీబీ నజర్..**

ఇటీవల కాలంలో అనేక శాఖలపై అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో ఏసీబీ అధికారులు దూకుడుగా దాడులు చేస్తున్నారు. ఆయా శాఖల అవినీతి అధికారుల జాబితా ఏసీబీ అధికారులు తయారు చేసినట్లు సమాచారం.

# రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు

**దిల్లీ:** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మ సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది.

**సుప్రీం తీర్పులో కీలక అంశాలివే..**

గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. 1. బిల్లులకు సమ్మతి తెలియజేయడం 2. కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం 3. బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం

ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదు.

గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది.

నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుంది.

గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.

వివాదం లేకుండా ఉండాలంటే వీలునామా రాయాలి

**పెండింగ్ బిల్లుల అంశం పూర్వాపరాలివీ..**

శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.



# మహిళల భద్రతకు షీటీమ్స్ ఆపన్నహస్తం

**అత్యాశకు పోయి సైబర్ మోసానికి బలికావొద్దు..**
**సీఐ నరేష్ కుమార్**





**మంచిర్యాల,నవంబర్20(సూర్యరేఖ)** మహిళల భద్రత,సురక్షిత వాతావరణ పరిరక్షణ, వేగవంతమైన సహాయక చర్యల అమలుకు షీటీమ్స్ ఆపన్నహస్తమని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేష్ కుమార్ అన్నారు.గురువారం అల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో షీటీమ్స్ ఎస్సై హైమా,పాఠశాల నిర్వాహకులతో కలిసి విద్యార్థులకు సైబర్ మోసాలు, షిటీం సేవలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ నరేష్ మాట్లాడుతూ... సమాజంలో మహిళల భద్రత చాలా కీలకమని మహిళల భద్రత వలన దేశంలో అభివృద్ధి చోటు చేసుకుంటుందని అన్నారు. మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్,డ్రగ్స్ చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని సూచించారు.అమ్మాయిల జోలికి వస్తే ఏ రకమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయో తెలిపారు పబ్లిక్ స్థలాలు, పాఠశాలలు కళాశాలలు,బస్ స్టేషన్లు సినిమా థియేటర్లు మార్కెట్లలో గస్తీ,మొబైల్ పెట్రోలింగ్ తో పాటు,సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి వేగమంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థులు భయపడకుండా, ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100,షీటీమ్స్ వాట్సాప్ నంబర్ కు కాల్ చేసి సమస్య తెలపాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్రజల అత్యాశను ఆరాటాన్ని ఆసరగా చేసుకుని సాంకేతికత ఆధారంగా సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని అమాయకులు మహిళలు టెక్నాలజీపై అవగాహన లేని వారిని డబ్బు అత్యవసరం ఉన్న వారిని టార్గెట్‌గా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ఫోన్ చేసి ఆధార్ అప్‌డేట్ చేయాలి లింక్ పంపిస్తున్నాం అంటూ మన ఖజానా ఖాళీ చేస్తారని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ జోలికి పోకుండా ఉండాలని అన్నారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.షిటీమ్ ల వలన సమాజంలో శాంతిభద్రతల సమస్య చాలా తక్కువ అయినదని తెలిపారు.ప్రధానంగా మహిళలకు భరోసా కల్పించడమే కాకుండా,వారికి రక్షణ కనిపించడంలో కీలకంగా వ్యవహరిస్తూన షీటీమ్ అభివృద్ధి పదాన్ని పయనింపచేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు షీటీం బలోపేతంకు చేయూతని వ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**





**ఖమ్మం,నవంబర్20(సూర్య రేఖ) :** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్,కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు.జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించారని,మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి,బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.10 శాతం బ్యాంకు గ్యారంటీ,పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు.రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు.రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు.సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ..ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని,ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు.గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలీవరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత,సంబంధిత అధికారులు,మిల్లర్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కక్ష్యపూరిత రాజకీయాలు నడుస్తున్నాయి





**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం..**
**ప్రజలు ఇళ్ల పట్టాల కోసం పోరాటం చేస్తాం..**
**అత్తాపూర్?లోని భూపాల్?నగర్?లో జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత పర్యటన.**

**రాజేంద్రనగర్,నవంబర్20(సూర్యరేఖ)** రాష్ట్రంలో కుట్రపూరిత,కక్ష్యసాధింపు రాజకీయాలు నడుస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు.జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్సీ కవిత రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్?లోని భూపాల్?నగర్?లో పర్యటించారు.ఈ సందర్భంగా భూపాల్?నగర్ లో నెలకొన్న సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. భూపాల్ నగర్ లో45 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని,ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా తమ సమస్యలను పరిష్కరించకపోగా ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని ఓట్ల సమయంలో హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని మరలా ఇటువైపు తిరిగి చూడలేదని స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.రాష్ట్ర గౌరవాన్ని అస్తిత్వాన్ని దెబ్బతినే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని చెప్పడంతో ఆయనకు పాలనపై ఎంత పట్టుందో అర్థమవుతుందన్నారు. సామాజిక తెలంగాణ సాధించడానికి సామాన్య ప్రజల సమస్యలపై పోరాటానికి జాగృతి సిద్ధమైందన్నారు.జాగృతి అడుగులో అడుగులేసి నడుస్తామని సీనియర్లు అందరూ ముందుకు రావడం సంతోషకరమన్నారు.ప్రజలు ఇళ్ల పట్టాల కోసం పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.25 ఎకరాల్లో పేదలు కబ్జాలో ఉన్నారని చెప్పారు.ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్? చేశారు.25 ఎకరాల్లో 45 ఏళ్ల నుంచి 2000 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు.ఈ భూములు అటవీశాఖ పరిధిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం అటవీశాఖకు రెండు రెట్ల భూమి ఇస్తే..వీరికి పట్టాలు వస్తాయన్నారు.భూపాల్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించేంతవరకు పోరాడుతానని తెలిపారు.

**జాగృతిలో చేరిన చలసాని విష్ణుమూర్తి..**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చలసాని విష్ణుమూర్తితో పాటు ఆయన అనుచరులు జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పేదల బస్తీలలో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవన్నారు.గత 10ఏళ్ల నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండేళ్ల నుంచి దారుణమైన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారు.

## కడియం, దానంకు స్పీకర్ మళ్లీ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో (అక్టోబర్ 31, 2025 నాటికి) విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ అనర్హత పిటిషన్లపై విచారణను ఇప్పటికే ప్రారంభించారు. అయితే, విచారణను మరింత ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష బీఆర్ఎస్ నవంబర్ 17న సుప్రీంకోర్టులో స్పీకర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. దీంతో, ఈ వ్యవహారంలో స్పీకర్ వేగం పెంచారు. మరోవైపు, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. ఈ రోజుతో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో సభాపతి వారిద్దరికి మరోసారి నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నారు. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత సభాపతి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## కేటీఆర్‌కు బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి

నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. రెండు సార్లు ఏసీబీ విచారణకు, ఒకసారి ఈడీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఇక, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదైంది. ఇక, తాజా పరిణామంతో త్వరలోనే కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేసేందుకు ఏసీబీ సిద్ధమవుతోంది. విచారణ తర్వాతే ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా, అటు కేసులో కీలక నిందితులైన ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై డోపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఒకవేళ కేంద్రం అనుమతి ఇస్తే ఆయనపై కూడా ఏసీబీ అభియోగాలు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉంది.

**ఫార్ములా ఈ కారు రేసు టైమ్‌లైన్..**

డిసెంబరు 18, 2024న ఎఫ్ఐఆర్ నమోదు
డిసెంబర్ 28, 2024 ఈడీ సమన్లు.
జనవరి 2, 2025న అర్వింద్ కుమార్ విచారణ.
జనవరి 3, 2025న బీఎల్ఎన్ రెడ్డి విచారణ.
జనవరి 7, 2025న కేటీఆర్ విచారణ.
జూన్ 2025లో ఏసీబీ రెండో దశ విచారణ.
జూన్ 16న కేటీఆర్ మరోసారి విచారణకు హాజరు.

## వారంలో షెడ్యూల్

-మొదటిపేజీ తరువాయి

తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. ఈ వారోత్సవాల తర్వాత ఎన్నికలు జరగనున్నాయి.

**నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..**

గతంలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రిజర్వేషన్లు 50శాతానికి మించడానికి వీలు లేదంటూ హైకోర్టు వాటిని కొట్టేసింది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. మరోవైపు ఈ నెల 24లోగా ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవడం గమనార్హం

## పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు

-మొదటిపేజీ తరువాయి

సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. 2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని రెండు మల్టీ జోన్ల పరిధిలో అర్హులైన 9 మందికి పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్డీ) శాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 130 మందికి పైగా సీనియర్ అసిస్టెంట్లకు ఒకేసారి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పీఆర్, ఆర్డీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు.

## రాష్ట్రం గజగజ

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

రాష్ట్రం మొత్తం చలితో గజగజ

కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి.

ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గాలిలో పెరిగిన తేమ శాతం

అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది.

భౌగోళిక పరిస్థితి వల్ల

తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

# కూడవెల్లిలో కార్తీక దీపారాధన.. భక్తిరసాలతో ముంచెత్తిన శివక్షేత్రం





**దక్షిణకాశి కూడవెల్లిలో పోలిపాడ్యమి దీపారాధన వైభవం..**

**కూడవెల్లి,నవంబర్20(సూర్యరేఖ)** కార్తీక మాసం చివరి అమావాస్య అనంతరం జరిగే పోలీ పాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని, దక్షిణకాశిగా పేరుగాంచిన కూడవెల్లి శ్రీరామలింగేశ్వర స్వామిసన్నిధి గురువారం భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే భక్తులు గోదావరి ఉపనది అయిన కూడవెల్లి వాగు వద్ద పుణ్యస్నానాలకు పోటెత్తారు.పవిత్రస్నానం అనంతరం మహిళ భక్తులు వరసలుగా నిలబడి దీపాలు వెలిగించి వాగులో వదిలారు.కార్తీక దీపాల కాంతితో కూడవెల్లి తీరం అపూర్వమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. తరువాత భక్తులు స్వామివారి ఆలయానికి చేరుకుని ఘనంగా జరిగే దీపారాధనలో పాల్గొన్నారు. రామలింగేశ్వర స్వామివారికి పురోహితుల పర్యవేక్షణలో అభిషేకాలు అర్చనలు, విరాళసేవలు వైభవంగా నిర్వహించగా



భక్తులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా హరహర మహాదేవ నినాదాలతో మారుమోగింది. కార్తీక దీపారాధన సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుద్ధి,భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ అధికారి తెలిపారు. పండుగ సందర్భంగా వేలాది మంది భక్తులు చేరుకోవడంతో కూడవెల్లిలో పుణ్యక్షేత్ర వాతావరణం నెలకొంది.భక్తుల భక్తి ఆరాధన కార్తీక దీపాల కాంతి కలిసి ఈ పవిత్రక్షేత్రాన్ని ఆధ్యాత్మికతతో నింపాయి.

# పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన శ్రీనివాస సేవా సమితి







## ఉదారతను చాటిన పెండ్యాల సాయిమాలిక్

**రాజేంద్రనగర్,నవంబర్20(సూర్యరేఖ)** పేదలకు తన వంతుగా అండగా ఉంటామని శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్ అన్నారు.శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ ఆధ్వర్యంలో అరాంఘర్ నుంచి లక్డీకాపూల్ వరకు రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఎస్ఎస్ఎస్ బృందం సభ్యులు నిహారిక మల్లిక్,దినేష్,ఇతరులు చలి నేపథ్యంలో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీనివాసా సేవా సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరంఘర్ చౌరస్తా,పలు చోట్ల రోడ్లపై పడుకున్న అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు.ఏ ఆధారం లేక రోడ్లపై ఫుట్ పాత్‌లపై బస్టాండ్‌లో,స్టేషన్ ఆవరణలో నిద్రించే అభాగ్యులకు చలికాలం సందర్భంగా దుప్పట్లు పంచడం జరిగిందని వివరించారు.తమ వంతుగా శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనాధలకు చిన్నారులకు,ఆపదలో ఉన్న నిరుపేదలకు వృద్ధాశ్రములకు సేవా సమితి ముందుండి తన వంతు భరోసాగా నిలుస్తుందని వివరించారు. స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తు లోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# మణికొండ మున్సిపాలిటీలో నాసిరకం పనులను ఎండగట్టిన బీఆర్ఎస్






**పనుల తీరుపై మండిపడిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,నవంబర్20(సూర్యరేఖ)** నాసిరకం పనులను చేపట్టడం పట్ల మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో అలకాపూర్ టౌన్ షిప్ కు వెళ్లే రహధారి మార్గం మధ్యలో గల కిజేరాకాలనీలో మురుగునీటి కాలువను తవ్వి అక్కడే పడేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు స్థానిక మాజీ కోఆప్షన్ ఆధ్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేశారు.ఆ రోడ్డు త్రవ్వకాలు మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలివెళ్లడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రహదారి గుండా వెళ్ళే వాహనదారులు,స్థానిక ప్రజలు నానా యాతనలు పడుతున్నారని అన్నారు అటుగా వెళ్ళే సమయాన ప్రత్యక్షంగా గమనించడం జరిగిందని పార్టీ ప్రధాన సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి వివరించారు. ప్రజాధనం దుర్వినియోగం కావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఇక నుంచి చిత్తశుద్ధితో ప్రజా సౌకర్యార్థం ప్రజా ధనం వెచ్చించాలని సదరు అధికారులకు హితవు పలికారు.

# సంపాదకీయం

## అభివృద్ధి, సుపరిపాలనకు పట్టం

బీహార్ 18వ శాసనసభ 243 స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని మోడీ సారథ్యంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఏ) అంచనాలకు మించి అఖండ విజయం సాధించడం సుపరిపాలనకు, అభివృద్ధికి అనుకూలంగా ప్రజలిచ్చిన తీర్పు. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ నేతగా బరిలో నిలిచి హోరాహోరీగా తలపడి ఈసారైనా ముఖ్యమంత్రి కావాలని ఉధృతంగా ప్రచారం సాగించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) యువనేత తేజస్వి యాదవ్ ఆశలు ఆడియాశలయ్యాయి. ఎన్‌డిఏను దీటుగా ఢీ కొట్టడానికి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ప్రతి మహిళ ఖాతాలో నెలనెలా రూ. 2500 నగదు జమ చేస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గట్టి ప్రయత్నాలు చేస్తామని, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యమిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువత జీవితాలలో వెలుగులు నింపుతామని ఆశలు రేపినా అధికార కూటమి ముందు వెలవెలపోవలసి వచ్చింది. ఇందుకు భాగస్వామ్య పక్షాల పనితీరు ప్రధాన కారణమని భావిస్తున్నారు.ప్రాచీన జాతీయ పార్టీగా ఎన్నో ఏళ్లు ఈ దేశాన్ని, వివిధ రాష్ట్రాల్లో ఏకఛత్రాధిపత్యం నెరపిన కాంగ్రెస్ గంగా మైదాన రాష్ట్రాలు యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లో మండల్ రాజకీయాల కారణంగా ప్రాభవం కోల్పోయి, సంస్థాగతంగా కోలుకోలేనంత శిధి ల స్థాయికి చేరడం, అయినా చేవలేకపోయినా అత్యధిక స్థానాలు తీసుకుని మహాపరాజయం చెందడం ఈ ఎన్నికలలో మరింత స్పష్టమైనది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలలో పోటీచేసి 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి సర్దుబాటులో 51, స్నేహపూర్వక పేరుతో మరో 10 మొత్తం 61 స్థానాలలో పోటీ చేసి కేవలం 6 సీట్లే గెలవడం గట్‌బంధన్‌కు శరాఘాతమైనది. గత ఎన్నికల్లో వామపక్షాలు 16 స్థానాలు గెలిచి (సిపిఐ ఎంఎల్ 12, సిపిఐ 2, సిపిఎం 2) కాంగ్రెస్ కంటే మెరుగ్గా ఫలితాలు సాధించినా ఈసారి సిపిఎంఎల్ కేవలం 2, సిపిఎం భిభూతిపూర్ ఒక్క స్థానాన్ని గెలవగా, సిపిఐ ఒక్క స్థానం లో కూడా విజయం సాధించలేకపోవడం విచారకరం. యాదవ, ముస్లిం బంధంతో 32% ఓట్లకుతోడు అత్యంత వెనుకబడిన (ఇబిసి) కులాల ఓట్లు రాబట్టే వ్యూహంలో భాగంగా నిషదులలో 2.6% ఉన్న మల్లా ఉపకులం ఓట్ల కోసం ముకేశ్ సహానికి ఉప ముఖ్యమంత్రి హామీతో వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి)తో జట్టు కట్టినా ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేకపోయింది. సి.వి ముంబయిలో సినిమా సెట్ డిజైనర్‌గా పనిచేసే ముఖేష్ ఆరేడేళ్ల క్రితం బీహార్‌కు తిరిగి వచ్చి గత ఎన్నికల్లో ఎన్‌డిఏతో చేరి, డిప్యూటీ సిఎం పదవి హామీతో గట్‌బంధన్‌తో జట్టుకట్టినా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. గంగా తదితర నదీ పరీవాహక ప్రాంతాలలో పడవలు నడపటం, చేపలు పట్టడం వంటి వృత్తుల్లో ఉన్న కేవట్, మల్లా తదితర మత్స్యకారులు బీహార్ జనాభాలో 8 శాతం, ఇబిసిలలో గణనీయంగా ఉన్నా వారు ప్రధానంగా జెడి(యు), ఎన్‌డిఏ మద్దతుదారులు. ఇలా ప్రధాన భాగస్వామ్య పక్షాలు అధ్వాన ప్రభావం చూపడంతో 50 మంది యాదవులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చినా గట్‌బంధన్ మహా పరాజయాన్ని చవిచూడక తప్పలేదు. అయితే తేజస్వి నేతృత్వంలోని ఆర్‌జెడి గత ఎన్నికలలో 75 సీట్లు గెలిచి పెద్ద పార్టీగా నిలిచింది. ఈసారి 143 స్థానాలకు పోటీ చేసి కేవలం 25 సీట్లే గెలిచి, 50 సీట్ల కోల్పోయినా తన 23 శాతం ఓటు బ్యాంకును నిలబెట్టుకోగలగడం ఆ పార్టీకి కొంత ఊరట. బీహార్ వ్యవసాయ ప్రధాన నిరుపేద రాష్ట్రం. పట్టణ జనాభా కేవలం 11 శాతం. జీవాలు, పాడి పశువులు, మత్స్య పరిశ్రమపై ఆధారపడి మూడోవంతు రాష్ట్ర ప్రజలు మనుగడ సాగిస్తున్నారు. గట్‌బంధన్ గెలిస్తే 1990 నుండి -95 వరకు సాగిన లాలూ, రబ్రీదేవిల ఆటవిక పాలన మళ్లీ వస్తుందని ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్, ఆరోగ్య మంత్రి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభృత ఎన్‌డిఏ నాయకులు చేసిన భారీ ప్రచారం ఇబిసి కులాలు, మహా దళితులను భీతావహులను చేసింది. అదీగాక గత పదేళ్లకాలంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మహిళలు, నిరుపేదలకు అందాయి. పల్లె రోడ్లతోబాటు జాతీయ, రాష్ట్ర రహదార్లను అభివృద్ధి చేసి రాకపోకలను సుగమం చేయడాన్ని ప్రజలు హర్షించారు. 1000 కి.మీగా ఉన్న గ్రామీణ రోడ్లను 1,16,880 కి.మీకు విస్తరించారు. గత 12 ఏళ్లలో పల్లెల్లో వివిధ గృహనిర్మాణ పథకాల కింద పేదలకు 59 లక్షల ఇళ్లను నిర్మించారు. గతంలో నీళ్లు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎన్నో ఆందోళనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో జలజీవన్ మిషన్ ప్రారంభించింది. గతంలో కేవలం 2 శాతం ఇళ్లకు మాత్రమే రక్షిత మంచినీటి సరఫరా ఉండేది. గత ఆరేళ్లలో నితీశ్ ప్రభుత్వం 95.7 శాతం ఇళ్ళకు మంచినీటి సౌకర్యాలు కల్పించింది. అఖిలభారత స్థాయిలో రక్షిత నీటి సరఫరా 81.3%. జాతీయ సగటు కంటే తక్కువే అయినా బీహార్‌లో తలసరి విద్యుత్ వినియోగం గత 12 ఏళ్లలో 134 నుండి 363 యూనిట్లకు పెరిగి, 3 రెట్లు పెరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలేగాక మహిళా సాధికారతను పెంపొందించడం కోసం నితీశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా, పట్టుదలగా కృషి చేస్తూనే ఉంది. 2006 లోనే పంచాయతీలలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వ్ చేసిన మొదటి రాష్ట్రం బీహార్. ఆ తర్వాత ఆ రిజర్వేషన్లను పురపాలక సంఘాలకు విస్తరింపజేశారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి నితీశ్ ప్రభుత్వం 2006లో బాలికలకు సైకిళ్లు కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు ఇచ్చింది. అదీగాక హైస్కూలు నుండి డిగ్రీ వరకు వివిధ స్థాయిలలో బాలికలకు లక్ష వరకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు ఇస్తూ వచ్చారు. ఇందువల్ల విద్యాభ్యాసం కొనసాగించే బాలికల సంఖ్య 67 శాతానికి పెరిగిందని గణాంకాలు ఘోషిస్తున్నాయి. సోషలిస్టు అయిన నితీశ్ 1973లో స్వర్గీయ మంజు కుమారిని వివాహమాడినపుడు వరకట్నం వద్దని విలువలు పాటించారు. గత ఎన్నికలలో ఒంటరిగా బరిలోకి దిగి జెడి(యు)పై పోటీ పెట్టి ఆ పార్టీ విజయావకాశాలు దెబ్బతీసిన చిరాగ్ పాశ్వాన్ లోక్‌జనశక్తి పార్టీ ఈసారి ఎన్‌డిఏ భాగస్వామిగా 29 స్థానాలకు పోటీ చేసి, 19 గెలిచి బీహార్‌లో 4వ పెద్ద పార్టీగా నిలిచింది. ఎల్‌జెపి, మహా దళిత నేత జితన్ రామ్ మాంజి భాగస్వాములుగా ఉన్నందున గత ఎన్నికల్లో 37% ఉన్న ఎన్‌డిఏ ఓట్లు 10 శాతం అంటే 47 శాతానికి పెరిగాయి. 2010 ఎన్నికలలో ఆర్‌జెడికి 22 స్థానాలు, ఎన్‌డిఏకు 206 స్థానాలు వచ్చాయి. 2020 ఎన్నికలలో 43 స్థానాలకే పరిమితమైన నితీశ్ జెడి(యు) ఈసారి రెట్టింపు (85) స్థానాలు గెలవడమేగాక, తన సుపరిపాలనతో మహిళలు, మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాలను బాగా ఆకట్టుకుని వాళ్ళు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్‌డిఏ 67% పైగా ఓట్లు సాధించడంలో ప్రశంసనీయ పాత్ర పోషించారు. అందుకే జెడి(యు) ఈసారి 5% ఓట్లు పెరిగి, ఓట్లు 23 శాతానికి పెరగడం గమనార్హం. నితీశ్ ఎక్కడా కులమత ఘర్షణలు జరగకుండా పాలనలో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. మైనారిటీలకు రక్షణ కల్పించారు. నితీశ్ ప్రాబల్యాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రాలు పన్ని చిరాగ్‌ను ఎగదోసినా, పెద్ద పార్టీగా బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అప్పుడప్పుడు కొందరు కమల నేతలు సన్నాయి నొక్కులు నొక్కినా అందుకు సాహసించలేకపోయారు. నితీశ్ హిందూత్వ ఎజెండాను దూరం పెట్టారు. ప్రధాని మోడీ, తదితర కమల నేతలు వాస్తవాన్ని గుర్తించి ప్రాప్తకాలజ్ఞతతో నితీశ్ నే పదోసారి సిఎంగా అంగీకరించారు. బిజెపికి 2020లో 19.46% ఓట్లు రాగా, ఈసారి స్వల్పంగా 20.08 శాతానికి పెరిగాయి. 89 స్థానాలు గెలిచి పెద్ద పార్టీగా ఉన్నా పెరిగిన ఓట్లు కొంచమే. జెడి(యు), బిజెపి చెరి 101 స్థానాలకే పోటీ చేసినా గరిష్ట ఫలితాలు సాధించి రెట్టింపు ఉత్సాహంతో మళ్లీ అధికారం చేపడుతున్నాయి. గత 20 ఏళ్లుగా మహిళా సాధికారతను సాకారం చేయడానికి, అన్నార్తులై ఎలుకలు వేటాడి ఆకలి తీర్చుకునే ముసాహిర్‌ల వంటి మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన నితీశ్‌కు కృతజ్ఞత తెలియజేయడానికే ఆ వర్గాలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని అభివృద్ధి, సుపరిపాలనకే మద్దతు పలికాయి. ఇప్పటికీ బీహార్ జనాభాలో మూడోవంతు దుర్భర దారిద్ర్యంలో ఉండటం, ఏటా ఉపాధి కోసం 25 లక్షల మంది వలసలు వెళుతూ ఉండటం, పల్లెలు జనాలతో కిక్కిరిసి ఉండటం, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి ఆదాయాలు పెంచడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలే. 13.4 కోట్ల బీహార్ జనాభాలో కోటి మంది వలస వెళ్ళారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే బీహార్ వంటి వెనుకబడిన రాష్ట్రాలు అభివృద్ధి చెందడం ఎంతో అవసరం. డబుల్ ఇంజిన్ సర్కార్‌లు అందుకు ఎంతో శ్రమించవలసి ఉంది.

# లాంఛనంగా మంత్రి సీతక్క చేతులమీదుగా చీరల పంపిణీ



మహిళలకు బొట్టు పెట్టి చీర అందించిన మంత్రి సీతక్క..

**కామారెడ్డి,నవంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని మార్కెట్ యార్డ్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మహిళల అభ్యున్నతినే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి తెలంగాణప్రగతి"కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క,ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ,ఎంపి సురేష్ శత్కార్,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,గ్రంథాలయ ఛైర్మెన్ చంద్రకాంత్ రెడ్డి,మార్కెటింగ్ ఛైర్మెన్ రాజు, లతో కలసి మహిళలకు ప్రత్యేకంగా బొట్టు పెట్టి చీర, సారెలను అందజేశారు. పండుగ సందడి నిండిన వాతావరణంలో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,ప్రతి మహిళ ఆనందంగా పండుగలను జరుపుకునేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు మరింత బలాన్ని ఇస్తాయని తెలిపారు.మహిళల సాధికారతపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల సందర్భంగా మహిళలనుద్దేశించి మాట్లాడుతూ.."ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళా 'ఉక్కు మహిళ'గా ఎదగాలి"అని అన్నారు.మహిళల ధైర్యం, నాయకత్వం,పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని, ఇందిరాగాంధీ చూపించిన ధైర్యసాహసాలు ఈ తరం మహిళలకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ కృషి చేస్తుందని తెలిపారు.

## శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో ఘనంగా విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ..





**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయం లో కార్తీక మాస అమావాస్య సందర్భంగా అమ్మ వారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంతచారి రాజగోపాల చారి శ్రీనివాస్,మధు, పవన్,చోల్లేటి పురు షోత్తం శ్రీధరచారి పాలేర్ల గోపి,సతీష్,హరి ప్ర సాద్ గుప్తా,బండి రాజు,శ్రీనివాస్,పిల్లి నాగ రాజు పూడూర్ కృష్ణ రెడ్డి,పాలకూర్ష శ్రీనివాస్ ప్రవీణ్,కృష్ణ రెడ్డి జగన్ జ్ఞినేశ్వర్ నవీన్ ముదుగొండ రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహాచారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు తురాయిదాస్ మహేష్ జగన్ బిక్షపతి రామ్ ప్రకాష్ గోపిచారి పసుపు నేటి రమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి,బూతుకూరి సాయికుమార్ గౌడ్ నవీన్ గౌడ్,గురువయ్య గౌడ్, పాపయ్యగౌడ్ రాజు సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్ లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్ యదిగౌడ్ వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలల్లో ఓటమి భయంతో కేటీఆర్ పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్య



గున్నాల రంగారెడ్డి

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్20(సూర్యరేఖ)** ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ కేటీఆర్ పై సాధింపు చర్యకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని,ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని గున్నాల రంగారెడ్డి అన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి,రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ నేతలు చిల్లర డ్రామాలు చేస్తున్నారని గున్నాల రంగారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ఎన్ని డ్రామాలాడిన ప్రజలు గమనిస్తున్నారని,ప్రజలు సరియైన సమయం కోసం వేచి చూస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదన్నారు.

## శ్రీకాలభైరవ దేవాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ హెచ్ఎం డిఏ బాగాయత్ లోని కాలభైరవ దేవాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పూజల ప్రభాకర్, ఈగ సంతోష్ స్వప్న ముదిరాజ్,వినోద్ రెడ్డి బొమ్మల సుధాకర్,లింగంపల్లి రామకృష్ణ రాజు అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ కన్నమైన నరేష్, బజారు నవీన్ గౌడ్,బొడిగే మల్లేష్ కురుమ,అన్వార్ పాషా, మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన రామిండ్ల యాద గిరి (35)బుధవారం గుండె పోటుతో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని మెదక్ నియోజక వర్గ ఇన్చార్జ్ బీఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి తీసుకెళ్లగా తక్షణ సహాయం కింద ఆయన సన్నిహితుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్న కంటారెడ్డి తిరుపతిరెడ్డి,కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య,ఎల్లం యాదవ్,మంగలినర్సింలు,ఎండి హబీబ్,మెట్టు లింగం, మెట్టు బాలయ్య,మెట్టు రాజు,పంగ రాజు,మన్నె



రవి,బాల్ నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను అందిస్తున్న శ్రీవాణి విద్యామందిర్ హైస్కూల్..



**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్ 20 (సూర్యరేఖ)** మరికల్ మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ వారు నిర్వహించిన భగవత్ గీతాకంఠస్థ పోటీల్లో బహుమతులు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు శ్రీవాణి పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర్లు పాఠశాల ప్రిన్సిపాల్ వినీతమ్మ అభినందనలు తెలియచేస్తు కృష్ణవేణి(10) వ,తరగతి మౌనిక,నరేందర్(7)వ,తరగతి అక్షిత,(5 ) వ,తరగతి మహమ్మద్ నిషు(4) వ,తరగతి,భ్రమరాం బిక,మానస నవ్య సాత్విక్ రెడ్డి,(2)వి.తరగతి రిత్విక శ్రీ,(1)వ,తరగతి విద్యార్థులను ఉపాధ్యాయుడు రామాంజనేయులుని సన్మానించడం జరిగింది.ఇదే రీతిలో పాల్గొని జిల్లా స్థాయిలో మరోసారి ఉత్తమ ప్రదర్శన కనపరచాలని, విద్యారులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ల్లోయిడ్స్ కంపెనీ బ్యాగ్స్,నోట్ బుక్స్ పంపిణి..




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్20(సూర్యరేఖ)** యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ల్లోయిడ్స్ కంపెనీ సౌజన్యంతో లంగర్ హౌస్ ప్రాంతంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి పర్యవేక్షణలో చదివే విద్యార్థులకు బ్యాగ్స్,నోట్ బుక్స్,కంపాస్ బాక్స్ ఇత్యాది వస్తువులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యూత్ ఫర్ సేవా క్లస్టర్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి రామకృష్ణారెడ్డి,అతిధులుగా బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి పాల్గొని బ్యాగ్స్,నోట్ బుక్స్, కంపాస్ బాక్స్ ఇత్యాది వస్తువులను విద్యార్థిని,విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## కార్తీక మాసం అమావాస్య సందర్బంగా గోల్కొండ జగదాంబిక అమ్మవారు అభిషేకం.



**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్20 (సూర్యరేఖ)** గోల్కొండ కోట యొక్క కొండ శిఖరంలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మతల్లి ఆలయం లో కార్తీక మాసం అమావాస్య సందర్భంగా గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మతల్లి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ఆచార వ్యవహారాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గోల్కొండ కోట జగదాంబ మహాంకాళీ దేవాలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొంటే చంటిబాబు బృందంతో పాల్గొని అభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొంటే చంటిబాబు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలను ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరు కోవడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్, ఎన్.శ్రీకాంత్ అకుల చందర్ శేఖర్,సంతోష్ గౌడ్,మల్లికార్జున్ రెడ్డి,లు పాల్గొన్నారు.

## కాశ్మీర శివాలయం మహా పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**ఖమ్మంజిల్లా,నవంబర్20(సూర్యరేఖ)** కార్తీక మాసం సందర్భంగా కాశ్మీర మహాపుణ్యక్షేత్రంలో భక్తులతో కలిసి శివాలయం గుడిలో పూజా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సూపర్వైజర్ ఎస్ విడి ప్రసాద్,ఆలయ కమిటీ ఛైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, కల్లూరు ఏఎంసి ఛైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు,ఏనుగు సత్యంబాబు,తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు మాడిశెట్టి శీను,పెద్ద బోయిన నరసింహారావు,కిస్టంశెట్టి కొండలు బందెల రాధాకృష్ణ,బుర్రి వీరయ్య, వైయస్.శీను,తండు రాములు,తోట సుబ్బారావు పుల్లయ్య బంజర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలనాగేశ్వర రావు, మైబు,పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం





**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకట పూర్ (కె)గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు అందించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న ఆయనకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణరెడ్డి మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,కాసా రాజేశం భాస్కర్ గౌడ్,కాస నర్సింలు,మోహన్ రెడ్డి అశోక్ రాజయ్య అల్లాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో ఘనంగా మహా పడిపూజ మహోత్సవం







**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణ ప్రదేశంలో కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ పద్మ,ల కుమార్తె సంజన పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్ విరముల్లు బాలకృష్ణ,యాదగౌడ్, ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం కంకణబద్ధులం అవుతున్నామన్నారు.కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం శుభ పరిణాయమని వారికి వారి కుటుంబ సభ్యులకి అయ్యప్ప కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని అలాగే పదిమందితో మొదలైన అయ్యప్ప మాలాధారణ నేడు 50 మంది స్వాములు మాల ధరించడం రానున్న రోజుల్లో అయ్యప్ప స్వామి కృపతో ఆలయ నిర్మాణం చేపట్టి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా ప్రతి ఒక్కరు భక్తి పర్వశాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలపై అయ్యప్పస్వామి కృప ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు లాయర్ జనార్దన్ రెడ్డి,నవీన్ రెడ్డి,దేశెట్టి సిద్ధ రాములు నాయిని వెంకటేశం రామచంద్రం,బాల్ రెడ్డి వినోద్ బిక్షపతిగౌడ్ రమణ ప్రణయ్ గౌడ్, ధనంజయ నరేష్ గౌడ్ తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గోపిగౌడ్ మధుగౌడ్ గ్రామస్తులు పంజా మహేందర్,చల్మేటి నరేందర్ రెడ్డి శెట్టిరవీందర్, మావురంరాజు శ్రీకాంత్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,కొమ్మట బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు, హక్కులు అనే అంశంపై బీసీ సమాజ్ ఆధ్వర్యంలో 'చాయ్ పే చర్చ'






**రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే 'యుద్ధమే'**

**బిసి సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్**

**మందమర్రి,నవంబర్20(సూర్యరేఖ)** రాష్ట్రంలో 57.6శాతం జనాభా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42శాతం రిజర్వేషన్,లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బీసీ రిజర్వేషన్లు,హక్కులు అనే అంశంపై గురువారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో బీసీలకు న్యాయంగా రావాల్సిన హక్కులు,బీసీల సామాజిక వెనుకబాటుతనం గూర్చి వివిధ బీసీ కులసంఘాల నాయకులతో సుదీర్ఘ వాదనలతో సమగ్ర చర్చ జరిపారు.ఈ సందర్భంగా నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారని,ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40సంవత్సరాలుగా బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్ లను కల్పించాలని,ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య బద్ధంగా వాటా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ లను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షాన నిలబడాలన్నారు.లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మైనార్టీ నాయకులు ఎండి అబ్బాస్,సగర సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల సదానందం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలగాని సుదర్శన్,బిసి నాయకులు ఒజ్జ సాగర్ బాబు దూడపాక రాజేందర్,శనిగారపు జనార్ధన్,బిసి సమాజ్ నాయకులు వెన్నంపల్లి రవీందర్,అంకం సాగర్,శీలం మహేందర్,డాక్టర్ పోషం,కంది తిరుపతి,నస్పూరి తిరుపతి,పిల్లి మల్లేష్,బర్ల శేఖర్,బీసీ కుల సంఘాల నాయకులు, స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** అమావాస్య సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద బాల ఆంజనేయ స్వామి,ఉప్పల్ బాగాయత్ లోని కాల భైరవ స్వామి ఆలయాలలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమావాస్య రోజు నిర్వహించే పూజలు ప్రజలకు మంచిని చేకూరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన..




**మందమర్రి,నవంబర్20(సూర్యరేఖ)** గృహరహిత పేదల సంక్షేమార్థం హౌసింగ్ పథకం కింద మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై చేపట్టిన నిర్మాణ పనులను హౌసింగ్ డిఈ మునీందర్ పరిశీలించారు.మండలంలోని చిర్రకుంట గ్రామంలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలతో ప్రతిష్టాత్మకంగా నూతన పథకం అమలు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందని,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత కాలంలో నిర్మాణం పూర్తి చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే బిల్లులు నాలుగు విడతలుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జ్యోత్స్న,పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామెర బాలయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలి..

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని**





**నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్20 (సూర్యరేఖ)** హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి.శివధర్ రెడ్డి,పంచాయతీ రాజ్ డైరెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ,ఓటరు జాబితా అభ్యంతరాలు పోలింగ్ కేంద్రాలు,రిజర్వే షన్ల ప్రక్రియ,శాంతిభద్రలు తదితర అంశాలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ... సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్,ఎస్పీ డాక్టర్ వినీత్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,రెవిన్యూ కలెక్టర్ శ్రీను,డీఎస్పీ నల్లపు లింగయ్య,డిప్యూటీ కలెక్టర్ ఫణికుమార్,డిఆర్డిఓ మొగులప్ప,డిపిఓ సుధాకర్ రెడ్డి,డీఈఓ గోవింద రాజులు,డీపీఆర్ఓ రషీద్,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అబ్దుల్ ఖలీల్,ఎన్నికల విభాగం అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏలో కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చెయ్యొద్దు






**ఎక్సైజ్,సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**

**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో కొత్తగా మద్యం దుకాణం ప్రారంభిస్తున్నారని తెలిసి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి,సభ్యులు గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,సంబంధిత మేడ్చల్ మల్కాజ్గిరి ఎక్సేంజ్ సూపర్డెంటెంట్ కే.నవీన్ కుమార్,ఉప్పల్ ఎక్సేంజ్ సీఐ బి.ఓంకార్,ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు,లను కలిసి మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ వినతి పత్రాలను అందజేశారు.పెట్టదలచిన స్థలం దగ్గర,ఒకవైపు స్వయంభు కాలభైరవుని దేవాలయం ఉంటుందని, నిత్యం భక్తులు దర్శనార్థం వస్తూ ఉంటారని, మరోవైపు 8ఎకరాల పార్క్ ఉంటుందని ఉదయం, సాయంత్రం పెద్దలు మహిళలు,వాకింగ్ చేస్తూ ఉంటారని అధికారులకు వివరించారు. అదేవిధంగా చిన్న పిల్లలు పార్కులో ఆడుకుంటూ ఉంటారు. ఇంకోవైపు స్వామీజీలు వచ్చి వెళ్తూ ఉండే సృజనాలయ (ఐఫోకస్) వ్యవస్థ కార్యాలయం ఉందని తెలిపారు.లేఔట్ లో మద్యం దుకాణం ప్రారంభిస్తే ఆకతాయిలు తాగి లేఔట్ లో రోడ్లపై మద్యం సీసాలతో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడతారని ముందే లేఔట్ లో రోడ్లపై వీధి దీపాలు సరిగ్గా లేక రాత్రిపూట మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మద్యం దుకాణం లాంటివి ప్రారంభిస్తే అసాంఘిక కార్యక్రమాలకు లేఅవుట్ అడ్డగా మారుతుందని వివరిస్తూ...ఇంతకుమునుపే ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఔట్ లో మద్యం దుకాణం, ఓయో రూమ్స్,హాస్టల్స్ లాంటివి పెట్టకూడదని తీర్మానించడం జరిగిందని అధికారులకు వివరించారు.వీటన్నిటిని గమనించి ఎట్టి పరిస్థితుల్లో మద్యం దుకాణం ప్రారంభించకూడదని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఫోకస్ ముఖ్య గురువులు వాసుదేవ శర్మ ,దేవరుప్పల శ్రీహరి,బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,వక్కంటి శ్రీనివాస్ రావు,చంద్రశేఖర్ రెడ్డి,చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనవిజయం





**సాధించిన బిఎంఎస్ ప్యానల్ ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ..**

**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో కార్మిక సంఘం ఎన్నికల్లో బిఆర్టియు యూనియన్ పై11ఓట్ల తేడాతో బిఎంఎస్ విజయం సాధించిన సందర్భంగా గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.గెలుపొందిన బిఎంఎస్ సభ్యులకుకమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.గెలుపొందిన అడ్వైజర్, చెన్నకేశవరావు,అధ్యక్షులు ఏ.రాము,జనరల్ సెక్రెటరీ డి.కోటేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ ఎం.దశరథ్ వై.శ్రీనివాస్ పి.సంపత్ డి.యాదగిరి పి.హరిప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎం.చంద్రమౌళి జె.ప్రకాష్,కె. రామాంజనేయులు బి.కొమురయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వాసుదేవులు ఏం.ఆగయ్య, టి.బాలరాజు కె.శంకర్ జి.ప్రవీణ్ కుమార్, ట్రెజరస్ ఈ.మహేష్ పి. వెంకటేశం,కమిటీ మెంబర్స్ ఆర్.యాదగిరి ఎస్సీ భారీ,డి.ఉమేష్ శ్వర్,మహిళా సెక్రెటరీ కె.అనురాధ, సి.రమ జి.మహేశ్వరి పి.సుశీల ఎం.శ్యామల, కృష్ణకుమారి,కే.నాగమణి ప్యానల్ గెలుపొందారు. వారిని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ ఘనంగా సత్కరించారు.జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు.

# ధాన్యం వేగంగా కొనాలి.. డబ్బులు వెంటనే చెల్లించాలి..

## నాణ్యమైన గన్నీ సంచులు సరఫరా చేయాలి..

## కాటా వేసిన బస్తాలను వెంటనే తరలించాలి..

## ప్యాడీ డ్రైయర్ మిషన్ ఖర్చును ప్రభుత్వం భరించాలి..

## సిపిఐ(ఎం)వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**ఖమ్మంజిల్లా,నవంబర్20(సూర్యరేఖ)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా ధాన్యం కొనుగోలు జరపాలని,కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని సిపిఐ(ఎం)వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు.సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం బృందం పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలోని సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన గన్నీ సంచులు సరఫరా చేయాలని,కాటా వేసిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలని అన్నారు.ప్యాడీ డ్రైయర్ మిషన్ వల్ల రైతులకు ఖర్చు పెరుగుతుందని తెలిపారు.ప్యాడీ డ్రైయర్ మిషన్ లో గంటకు ఐదు లీటర్ల డీజిల్ కాలుతుందని,గంటకు కేవలం 8శాతం తేమ మాత్రమే తగ్గుతుందని,20 బస్తాల ధాన్యానికి సుమారు 5000 రూపాయల ఖర్చు అవుతుందని ఇది రైతులకు భారం అని అన్నారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ ఖర్చును ప్రభుత్వం భరించాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు రైతులకు అండగా నిలబడాలని రైతులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత,హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు,గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, కామినేని రవి,బెజవాడ వీరభద్రం, గొల్లపుడి ప్రకాశరావు,అమరనేని కృష్ణ,చిత్తోజు నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్20(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శివభాగ్ ప్రాంతంలోని శివాలయంలో కార్తీక మాసం చివరి రోజు అమావాస్యను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం మహోత్సవం దేదీప్యమానంగా,కన్నుల పండుగగా జరిగింది.ఈ శివపార్వతుల కళ్యాణం మహోత్సవంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొని స్వామివారి దివ్య అశీసులు పొంధీ,తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములైనారు.ఆలయ మర్యాదలతో దేవర శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాదాకిషన్ యాదవ్,రఘుగౌడ్,కట్టా నర్సింగ్ రావు, రాఖేష్,వెంకటేష్ సాగర్ తదితర నాయకులు,భారీ సంఖ్యలో భక్తులు శివపార్వతుల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు.

## ధన్వాడలో ఘనంగా కార్తిక అమావాస్య పూజలు..



**ధన్వాడ,నవంబర్ 20 (సూర్యరేఖ)** ధన్వాడ నాయి బ్రాహ్మణ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి అభిషేకంతో పాటు ఆకుల పూజ నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్తీకమాస ముగింపు కార్యక్రమంలో భాగంగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గరుడ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గరుడ శ్రీనివాసులుశాలువాతో సత్కరించారు. అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణ,పోలీస్ నరసింహులు ఉపాధ్యాయులు అశ్విని,నర్సింలు, భజన మండలి సభ్యులు ముసిరిగారి నర్సిములను తోటయ్య శాలువాతో సత్కరించారు.కార్తిక అమావాస్య సందర్భంగా పోలీసు నరసింహులు అన్నదానం చేపట్టారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## గురు స్వామి సిద్ధిరాములు ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ.





**కామారెడ్డి,నవంబర్20 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గురువారం రాత్రి అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి సిద్ధిరాములు ఆధ్వర్యంలో స్థానిక ఈఎస్ఆర్ గార్డెన్ లో పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన స్వాములతో పాటు భక్తులు పెద్ద ఎత్తున మహాపడిపూజలో పాల్గొన్నారు. పూజల అనంతరం అయ్యప్పస్వా ములు భక్తి గీతాలు ఆలపించారు.అనంతరం అయ్యప్పస్వామి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కేంద్రంలో చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప గీతాలు ఆలాపించారు. అనంతరం గురుస్వామి సిద్ధిరాములు మాట్లాడుతూ...41రోజులు దీక్షతో స్వామివారికి నిత్యపూజలు అందిస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ప్రతి ఒక్కరు అయ్యప్ప మాల ధరించి నిష్టగా స్వామి వారికి పూజలు చేయాలని ఆయన సూచించారు. అయ్యప్ప మాల ధరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఆయన అన్నారు.

# పదిలో శత శాతం ఫలితాలు సాధించాలి

**వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి..**
**విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి..**
**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**





**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్20 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో ఈసారి పదో తరగతి ఫలితాలను శత శాతం సాధించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పరీక్షల గురించి,పాఠశాలల్లో పూర్తయిన సమ్మేటివ్ అసెస్మెంట్ -1(ఎస్ ఏ1)పరీక్షా ఫలితాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు.ఎస్ ఏ -1పరీక్షల్లో వివిధ సబ్జెక్టులలో ఎక్కువశాతం ఉత్తీర్ణత,తక్కువ శాతం ఉత్తీర్ణతసాధించిన పాఠశాలలపై చర్చించారు. తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కారణాలు అడిగి వివరణ కోరారు.చాలా మంది హెచ్ఎంలు ఉపాధ్యాయుల కొరత ప్రధాన కారణంగా జవాబిచ్చారు.అయితే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వీలున్న పరిస్థితులను బట్టి స్థానికంగా వేరే వారిని నియమించాలని డిఈఓకు కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల ఉపస్థితిపైన సమీక్షించారు. ఎక్కువసంఖ్యలో అనుపస్థితిలో ఉన్న విద్యార్థుల గురించి వెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ఉపస్థితి మెరుగు పడటానికి చర్యలుతీసుకోవాలని హెచ్ఎంలను ఆమె ఆదేశించారు.అదేవిధంగా వివిధ సబ్జెక్టులలో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ కావడంపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో హెచ్ఎంలు సమీక్షలు జరిపి కారణాలు విశ్లేషించి ఫలితాలు మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అపార్ ఐడీల జనరేషన్ చాలా తక్కువ స్థాయిలో ఉందని,వెంబడే అందరూ ఎంఈఓలు వందశాతం అపార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పదో తరగతిలో డీగ్రేడ్ లో ఉన్న విద్యార్థులను సీగ్రేడ్ కు,సీ గ్రేడ్ లో ఉన్న విద్యా ర్థులను బిగ్రేడ్ కు,అలాగే బిగ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏగ్రేడ్ కు వచ్చేలా వారి నైపుణ్యాన్ని,సామర్థ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. మొత్తానికి ఈసారి పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణపేట జిల్లా వంద శాతం సాధించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానికసం స్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,డీఈఓ గోవింద రాజులు డీఈఓ కార్యాలయ అధికారులు విజయ్ సాగర్,రాజేందర్, అన్ని మండలాల ఎంఈఓలు జీహెచ్ఎంలు,హెచ్ఎం లు పాల్గొన్నారు.

## పాదయాత్రతో వెంకటేశ్వర్లస్వామి సన్నిధికి పేరువంచ



**ఖమ్మం జిల్లా,నవంబర్20(సూర్యరేఖ)** కల్లూరు మండలం పేరువంచ గ్రామ పంచాయితీ నుండి ఎర్రుపాలెం మండలంలో జమలాపురం గ్రామంలో గల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనం కోసం మహిళలు పురుషులు సుమారుగా 30 మంది భక్తులు గురువారం పాదయాత్ర ప్రారంభించారు. పేరువంచ గ్రామం పాడి పంటలతో శుభిక్షముగా విరజిల్లాలని తలపెట్టిన ఈ బ్రోహోత్తరమైన కార్యక్రమాన్ని ఇనపాల పుల్లమ్మ ఆధ్వర్యంలో భక్త బృందంగా ఏర్పడగా పేరువంచ ముగ్గువెంకటాపురం గ్రామ పంచాయితీల మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాసరావు సోదరులు,పేరువంచ,ముగ్గు వెంకటాపురం గ్రామాల సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణతో పాటు కొంత దూరం పాదయాత్రలో పాల్గొని భక్తులు చేసే పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని, పాదయాత్ర చేస్తున్న భక్తులు యెక్క కోరికలు తీరాలని భగవంతుని కోరారు.మార్గం మధ్యలో తీసుకోవల్సిన జాగర్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,మహిళా భక్తులు,పిల్లలు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం..



**బెల్లంపల్లి,నవంబర్20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ ప్రాంతానికి చెందిన దూనేటి లావణ్య,అక్కల సుమలత నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు బుధవారం పూర్తికాగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ కల ెక్టర్ మనోజ్ ముఖ్యఅతిథిగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో తమ సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కారుకూరి రామచందరు, తొంగల మల్లయ్య,మాజీ ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్,మాజీ సర్పంచ్ మంద అనిత, భామండ్లపల్లి భరత్, తోకల మల్లేష్,బెల్లంపల్లి ఎంపీడీవో మహేందర్,ఎంపీఓ వేదాల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ బోర్కుంట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మన సౌరవ్యవస్థలోకి గ్రహాంతర 'అతిథి'.. అది ఏలియన్ స్పేస్ షిప్పేనా?

**ఇంటర్నెట్ డెస్క్:** మన సౌరవ్యవస్థలోకి దూరంగా ఉన్న ఓ నక్షత్ర మండలం నుంచి ఓ ప్రాచీన తోకచుక్క ప్రవేశించింది. దీని పేరు ఇది భూమి కంటే కూడా ఎంతో పురాతనమైనది. అయితే, ఇది గ్రహాంతరవాసుల అంతరిక్ష నౌక కావచ్చనే వదంతులు ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. దీనిపై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు, హౌస్ సైన్స్ కమిటీకి చెందిన జార్జ్ వైట్‌సైడ్స్ స్పష్టతనిచ్చారు.

నాసా అధ్యయనం

అది ఏలియన్ స్పేస్‌షిప్ అనడానికి ఆధారాలు ఏమీ లేవని వైట్‌సైడ్స్ స్పష్టం చేశారు. 2025 జులై 1న కనుగొన్న ఈ తోకచుక్క వయసు దాదాపు 500 కోట్ల నుంచి 800 కోట్ల ఏళ్లని అంచనా వేశారు. 3 పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరిగిన నేపథ్యంలో నాసా దీనిపై అధ్యయనం మొదలు పెట్టింది. 12 అంతరిక్ష నౌకలు, టెలిస్కోప్‌లను రంగంలోకి దించింది. వివిధ కోణాల్లో దాని ఫొటోలు సేకరించింది. మన సౌరవ్యవస్థలోని తోకచుక్కలతో పోల్చేందుకు, సుదూర గ్రహాల గురించి తెలుసుకునేందుకు ఈ విధంగా అవకాశం లభించిందని శాస్త్రవేత్తలు చెప్పారు.

# పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి





**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్,నవంబర్20(సూర్యరేఖ)** పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...జిల్లాలో492 గ్రామ పంచాయతీలకు,4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఓ ఎల్లయ్య పంచాయతీ అధికారి యాదయ్య,తాహాసిల్దారు ఎంపీడీవోలు ఎంపిఓలు అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 28వ తేదీ నుండి అమ్మవారి చీరల బహిరంగ వేలం..

**ఆలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్**

**5 శుక్రవారాలు ఆలయ ప్రాంగణంలో వేలం జరుగుతుంది..**



**ఉప్పల్,నవంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ లోని వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఈనెల 28వ తేదీ నుండి డిసెంబర్ 26వ తేదీ వరకు ప్రతి శుక్రవారం అమ్మవారి చీరల బహిరంగ వేలం వేయనున్నట్లు దేవాలయం కార్య నిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీదుర్గాదేవి అమ్మవారికి అలంకరించి తీసినవి మరియు కానుకలుగా వచ్చిన చీరెలను వేలం వేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల28వ తేదీ శుక్రవారం,డిసెంబర్ నెల5వ తేదీ శుక్రవారం,12వ తేదీ శుక్రవారం,19వ తేదీ శుక్రవారం 26వ తేదీ శుక్రవారం (5శుక్రవారం వారాలు)ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దేవస్థాన ప్రాంగణములో విక్రయించుటకై నిర్ణయించినట్లు ఈవో పెద్దిగారి శ్రీకాంత్ పేర్కొన్నారు.ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వేలం షరతులు వేలం సమయమందు చదివి వినిపించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాల కోసం శ్రీకాంత్ పెద్దిగారి ఆలయ కార్యనిర్వహణాధికారి ఫోన్ నెంబర్ 9912490641లో సంప్రదించాలన్నారు.

# బాలల హక్కులను కాపాడాలి






**మెదక్,నవంబర్20(సూర్యరేఖ)** మహిళా శిశు సంక్షేమశాఖ మెదక్ జిల్లా,ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య మాట్లాడుతూ... బాలలందరు తమకు ప్రసాదించిన హక్కులైన జీవన హక్కు రక్షణ పొందే హక్కు,భాగస్వామ్యపు హక్కు పాల్గొనే హక్కులను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.పిల్లలందరికీ కార్మికత్వం బాల్య వివాహాలు,వేధింపులు అక్రమ రవాణా వంటి వాటి నుండి రక్షణ పొందే హక్కు ఉందని ప్రమాదకరమైన పనులు చేయమని,ఎవరు చేయమని బలవంతం చేయకూడదని తెలిపారు. ఏవయినా హాని చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే నమ్మకమైన పెద్దలకు చెప్పాలి అని తెలిపారు. పిల్లలందరికీ సురక్షితంగా జీవించే హక్కు ఉన్నాడని,ప్రతి ఒక్క బాలలు ప్రపంచానికి స్వాగతించబడాలని,ఏ బాలికను గర్భంలోనే చంపకూడదని అక్రమ దత్తతకు ఇవ్వకూడదు అని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డను నమోదు చేసి వారికి ఓ అందమైన పేరు గుర్తింపు ఇవ్వాలి అని తెలిపారు. పిల్లలందరికీ సరైన విద్య, పోషకాహారం ఆరోగ్య సేవలు లంబించాలని శారీరక, మానసిక,బావోద్వేగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు కల్పించాలని తెలిపారు.పిల్లలందరూ తమ అభిప్రాయాలు, భావనాలు,ఆలోచనలు స్వేచ్ఛగా చెప్పే హక్కు కలిగి ఉంటారు.వారు కోరుకున్న కార్యక్రమాలలో పాల్గొనాలి.క్రీడలు క్లబ్బులు,స్కాట్స్ గైడ్స్,స్కాట్స్ గైడ్స్,సిసిఎన్ సిసి కళలు చిత్రలేఖనం,రచన, నృత్యం,వకృత్వం మొదలైనవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హసీని పిల్లందరూ పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో క్రీడలలో పాల్గొనాలని వచ్చిన ఏ అవకాశాలను వదులుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో అలరింపచేశారు.బాలల హక్కులకు సంబంధించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు హసీనా పాఠశాల ఉపాధ్యాయులు సిడబ్ల్యుసి మెంబర్ ఉప్పలయ్య,మెదక్ సీడీపీఓ వెంకటరమణమ్మ డిఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వాకెట్ నాగరాజు,ఎస్ హెచ్ఈ టీం నుండి ప్రమీల భరోసా ఏస్ఐ సుచిత డా.హరిప్రసాద్ పారామెడికల్ శంకర్, సీనియర్ సిటిజెన్ పవన్,జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు,బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు శ్రీనివాస్, బాలలనర్సింలు శంకర్,భరత్,సరితా,చైల్డ్ హెల్ప్లైన్ సిబ్బంది గంగాధర్,అశోక్,రాజేశ్వరి,సరితా మంజుల ప్లాన్ ఇండియా కోఆర్డినేటర్ రాహుల్ వెంకటేశ్వర్లు, సుజాత,భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు.. డ్రంకెన్ డ్రైవ్ ను ఏమాత్రం సహించం






**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్20 (సూర్యరేఖ)** ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవని డ్రంకెన్ డ్రైవ్ ను ఏమాత్రం సహించం అంటూ హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం పనితీరుపై సమీక్ష నిర్వహిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ శ్రీవీసీ సజ్జనర్ ఐపీఎస్ హెచ్చరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీ ఆడిటోరియంలో ట్రాఫిక్ విభాగంపై సీపీ శ్రీవీసీ సజ్జనర్ ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డ్రంకెన్ డ్రైవ్ ను ఏమాత్రం సహించమని ఆయన స్పష్టం చేశారు.విధి నిర్వహణలో క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ పోలీసింగ్ ను మరింతగా మెరుగుపరిచేందుకు సలహాలు,సూచనలు స్వీకరించారు. అనంతరం పలు అంశాలపై ట్రాఫిక్ సిబ్బందికి దిశనిర్దేశం చేశారు. హైదరాబాద్ పోలీస్ కు ట్రాఫిక్ సిబ్బందే ముఖ చిత్రం అని నిబద్ధత అంకిత భావముతో పనిచేస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ విభాగ పనితీరు రోజు రోజుకి మెరుగుపడుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రంకెన్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డేంజరస్ డ్రైవింగ్ తదితర ఉల్లంఘనులను ఏమాత్రం ఉపేక్షించకుండా,చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నెల 27వ తేదీ నుంచి ప్రతి నెల క్రమం తప్పకుండా అన్నిశాఖల అధికారులతో 'కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సమావేశాల్లో చర్చిస్తామని పేర్కొన్నారు.యూటర్న్ లపై శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రియల్ టైం ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థను మరింతగా పటిష్టం చేయాలని సూచించారు.సాకేంతికత ద్వారా ట్రాఫిక్ సమస్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.విధి నిర్వహణలో అత్యుత్తమ పనితీరును కనబరిస్తే తగిన గుర్తింపు ఇస్తామని,ఎవరైనా రోడ్లపై అవినీతి కి పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మల్టీప్లేయర్గా పనిచేయాల్సిన అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ట్రాఫిక్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించాలన్నారు. త్వరలో ట్రాఫిక్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రోటోకాల్ను ఏర్పాటు చేస్తున్నట్లుగా అయన ప్రకటించారు.హైదరాబాద్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులందరూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశానికి జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్,డెవిస్ ఐ.పి.ఎస్,డీసీపీ ట్రాఫిక్ ఆర్.వెంకటేశ్వర్లు, ఐ.పి.ఎస్,డీసీపీ ట్రాఫిక్ ఎస్.శ్రీనివాస్ ఏసీపీలు,ఇన్స్పెక్టర్లు,హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం నుండి సుమారు 450 మంది పోలీసులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్ద చెత్తను తక్షణం తొలగించాలి..



**బెల్లంపల్లి,నవంబర్20(సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అంబేడ్కర్ విగ్రహం వద్ద రోజురోజుకు పెరుగుతున్న చెత్త పేరుకుపోవడం పై మాదిగ హక్కుల దండోరా నాయకులు మండిపడ్డారు.ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించడంతో విగ్రహం ప్రతిష్టకు భంగం కలుగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చిలక రాజనర్సు నేతృత్వంలో నాయకులు రైల్వే అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. విగ్రహం చుట్టూ పేరుకుపోయిన చెత్తను తక్షణం తొలగించి,ఆ ప్రాంతంలో శుభ్రత చర్యలను క్రమబద్ధంగా కొనసాగించాలంటూ వారు విజ్ఞప్తి చేశారు. సమస్యను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్,గోగర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవం సందర్భంగా జరిగిన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి,నవంబర్20(సూర్యరేఖ)** కోటి దీపోత్సవంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ పరిసరాలు,భక్తుల సౌకర్యాలు,నిర్వహణ అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.కోటీ దీపోత్సవం సందర్భంగా ఆలయంలో దీపాల వెలుగులతో విశేషమైన వాతావరణం నెలకొంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీ..

గుండా సంతోష్ నక్కమల్లేష్.



**కామారెడ్డి,నవంబర్20(సూర్యరేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గుండా సంతోష్ నక్క మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నెమూరు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి పది జిల్లాల నాయకులతో సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శంకర్ గౌడ్ మాట్లాడుతూ...లోకల్ బాడీ ఎలక్షన్ కు సిద్ధం కావాలని నాయకులను కోరారు. నిజామాబాద్ జిల్లాలో ఎవరైనా సర్పంచులుగా పోటీ చేయాలనుకుంటే వారి యొక్క బయోడేటా మాకు పంపించాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు గుండా సంతోష్ తెలిపారు.కామారెడ్డి జిల్లాలో పోటీ చేసేవారు నక్క మల్లేష్ ను సంప్రదించాలని రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ తెలిపారు.

## ధన్వాడలో వైద్య శిబిరం విజయవంతం





**ధన్వాడ,నవంబర్20(సూర్యరేఖ)** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మొట్టమొదటి గ్యాస్ట్రో మరియు లివర్ సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్.వివేక్ సాగర్ పల్లెగ్వాగు ధన్వాడ మండలంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 250 మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగాడాక్టర్.వివేక్ సాగర్ మాట్లాడుతూ... ప్యాంక్రియాసిస్ మరియు పితాషియంలో రాళ్లు, ఫ్యాటీ లివర్ సంబంధిత పేషంట్లను గుర్తించడం జరిగిందని తెలియజేశారు.వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ టి.రామకృష్ణ,హాస్పటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాఘువేందర్,హాస్పటల్ వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కోల్ గ్రేడ్ సాటిషాక్షన్ లో ఏరియాకు మూడోవ స్థానం

ఘనంగా బొగ్గు నాణ్యత వారోత్సవాలు



**మందమర్రి,నవంబర్20(సూర్యరేఖ):** బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన కోల్ గ్రేడ్ సాటిష్ఫాక్షన్ (బొగ్గు నాణ్యత మెరుగుదల సంతృప్తి)లో మందమర్రి ఏరియా 71.33 శాతం నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించి మూడవ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన వాలెడిక్టరీ ఫంక్షన్లో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ,క్వాలిటీ మేనేజర్ బి.ప్రదీప్ కుమార్ లు సింగరేణి సి ఎండీ బలరాం చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ాఈ పురస్కారం క్వాలిటీ డిపార్ట్మెంట్కి వన్నె తెచ్చిందని హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి కారకులైన జనరల్ మేనేజర్ రాధాకృష్ణ కు క్వాలిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఇక్కట్లను తొలగించి ఆదర్శంగా నిలిచిన సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రావు



**మందమర్రి,నవంబర్20(సూర్యరేఖ)** స్థానిక పాలచెట్టు మూల మలుపు వద్ద పెద్దగా ఏర్పడ్డ గుంతల వల్ల వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూసి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.కెకె 5సోలార్ ప్లాంట్ బొండాడ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సివిల్ కాంట్రాక్టర్ రాయపురెడ్డి శ్రీనివాస్ రావు స్థానిక పాలచెట్టు మూల మలుపు వద్ద పెద్దగా ఏర్పడ్డ గుంతల్లో వాహనాలు పడుతూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నట్లు గ్రహించిన కెకె సివిల్ కాంట్రాక్టర్ రాయపురెడ్డి శ్రీనివాస్ రావు సామాజిక సేవలో బాగంగా తన సొంత ఖర్చులతో సిమెంట్ కాంక్రీట్ లతో గుంతలను పూడ్చి ప్రజల ఇక్కట్లను తొలగించాడు.దీంతో ఇన్నాళ్లు నరకం చూపిన ఈ రహదారిపై నిత్యం రాకపోకలు సాగించిన వేలాది మంది వాహనదారులు సాఫీగా, నిశ్చింతగా ప్రయాణిస్తున్నారు. గుంతల రహదారి నుండి ఉపశమనం కల్పించి ప్రయాణికుల కష్టాలు తొలగించి,పలువురికి ఆదర్శంగా నిలిచి,ప్రజల మన్ననలు చూరగొన్న సివిల్ కాంట్రాక్టర్ రాయపు రెడ్డి శ్రీనివాస్ రావును పట్టణ ప్రజలు అభినందించారు.

## అమావాస్యను పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం

పాల్గొన్న అత్తాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరవింద్ గుప్త



**రాజేంద్రనగర్,నవంబర్20 (సూర్య రేఖ)** అమావాస్యను పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించుకోవడం సంతోషంగా ఉందని అత్తాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరవింద్ గుప్త అన్నారు. గురువారం అమావాస్యను పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అరవింద్ గుప్త మాట్లాడుతూ. ప్రజలు అమావాస్య అన్నప్రసాద వితరణలో పాల్గొనాలన్నారు.ప్రతి అమావాస్య రోజున నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బచ్చు అశోక్ గుప్త,కార్యక్రమ చైర్మన్ ఆకుతోట విజయకుమార్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులు వజ్రలింగం,ఓరుగంటి వెంకటేశ మణిదీప్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కోశాధికారిగా లవంగ శ్రీకాంత్

లవంగ శ్రీకాంత్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన పురపాలక సంఘం కార్యదర్శి బండి విష్ణుమూర్తిగౌడ్



**మేడ్చల్,నవంబర్20(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కోశాధికారిగా మేడ్చల్ పట్టణానికి చెందిన లవంగ శ్రీకాంత్ నియమితులయ్యారు.ఈ మేరకు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కోశాధికారిగా నియమితులైన లవంగ శ్రీకాంత్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కోశాధికారిగా బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు,మాజీ మంత్రి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ జిల్లా నాయకులకు,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా పూర్తి సమయం ఇచ్చి పనిచేస్తానని నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం ప్రధానకార్యదర్శి జాకట ప్రేమ్ దాస్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగం అర్జున్,మేడ్చల్ అసెంబ్లీ కో-కన్వీనర్ గోపు నాగరాజు,మహేష్ గౌలికర్లు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్యకు సంబంధం లేదు

ఫెడరేషన్ నుంచి అతన్ని తొలగించాం..
ఫెడరేషన్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు..




**హైదరాబాద్,నవంబర్20(సూర్యరేఖ)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)తో బసవపున్నయ్య అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని,సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయనను ఫెడరేషన్ నుంచి తొలగించడం జరిగిందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు.ఈనెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దాదాపు 30 జిల్లాల నుంచి 130 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు,సంఘం వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారని,ఈ సమావేశంలో బసవపున్నయ్యను ఫెడరేషన్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారని ఆయన తెలిపారు.గురువారం హైదరాబాద్ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్,బండి విజయ్ కుమార్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎం.పద్మనాభ రావు,లతో కలిసి పలు విషయాలను వెల్లడించారు.గత పదేళ్లుగా సంఘానికి వచ్చిన సభ్యత్వ రుసుము ఎంతో చెప్పకుండా,డైరీ, మ్యాగజిన్ ద్వారా వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా,జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ సంఘాన్ని విచ్చినం చేస్తున్న బసవ పున్నయ్య ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను ఫెడరేషన్ నుండి తొలగించినట్లు తెలిపారు.ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు బసవ పున్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ ఆమోదంతో ఏర్పడిన ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ అనుమతి లేకుండా బసవపున్నయ్య,ఇతరులు ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు కార్యకలాపాలు నిర్వహించరాదని అన్నారు. సంఘం కార్యకలాపాలు అనగా జిల్లా,రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు మహాసభలు,ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర కమిటీ రద్దయినప్పటికీ కొందరు తమ పదవులను ఇంకా వాడుకుంటూ, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుందని,ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలు రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందని,అదే విధంగా ఇటీవల పలు జిల్లాల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వ్యవస్థాపక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలన్నీ యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ప్రకటించిందని మామిడి సోమయ్య తెలిపారు సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్య,పిల్లి రాంచందర్ లు రేపు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం చట్టవిరుద్ధమని అన్నారు.కేవలం తమ ఉనికిని చాటుకునేందుకు బసవపున్నయ్య వేరు కుంపటి పెట్టి సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఆయన చేస్తున్న కార్యక్రమాలకు, సమావేశాలకు టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదని, సంఘం సభ్యులు ఎవరు కూడా ఆయన సొంత కార్యక్రమాలకు వెళ్ళవద్దని మామిడి సోమయ్య కోరారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఇచ్చారు.. మరి తులం బంగారం ఎక్కడ..?






లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలనగర్,నవంబర్20(సూర్యరేఖ)** బాలనగర్ మండల కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలనగర్, ఫతేనగర్ డివిజన్ల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ ఆడబిడ్డల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఇచ్చి రేవంత్ రెడ్డి,గొప్పగా చెప్పుకోవడం కాదు సమయానికి అందకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీ ఇప్పటికీ అమలు చేయకపోవడంపై మండిపడ్డారు.ప్రజలకు నోటికాచిన హామీలు ఇచ్చి మోసం చేయడం సరికాదు.ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తులం బంగారం హామీ అమలు కాకపోవడం ప్రస్తుత పథకాల అమల్లో ఆలస్యం,కొత్త హామీల అమలులో స్పష్టత లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్,బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి,ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్,ఎంఆర్ఓ శ్రీనివాస్, ఆర్ఐ నాగమణితో పాటు మైనారిటీ అధ్యక్షులు డివిజన్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

# మంత్రి సీతక్కకు చేదు అనుభవం



**కామారెడ్డి,నవంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలో పాల్గొన్న ఆమె అనంతరం నిజామాబాద్ జిల్లా సిరికొండలోని ఎవరెస్టు శిఖర అదిరోహిత మలావత్ పూర్ణను పరామర్శించేందుకు వెళుతుండగా రామారెడ్డి మండల కేంద్రంలోని ఆమెను రైతులు అడ్డుకున్నారు. సన్నరకం వరిధాన్యానికి బోనస్ డబ్బులు ఇవ్వాలని సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు.దీంతో ఆగ్రహం చెందిన మంత్రి సీతక్క అసలు మీరు రైతులేనా అంటూ అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.మంత్రి కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై కేసు నమోదు.కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన అనంతరం సిరికొండ మండలం పాకాల గ్రామంలో మలావత్పూర్ణను పరిమళించడానికి బయలు దేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రామారెడ్డిలోని అయోధ్యనగర్ వెంచర్ దగ్గర రాజరాజేశ్వరి కిరాణం ముందు కొంతమంది భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు రైతుల ముసుగులో మంత్రి కాన్వాయ్ ముందుకు అకస్మాత్తుగా వచ్చి అడ్డుకున్నారన్నారు దీంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉండగా డ్రైవర్ చకాచైకంగా బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పిందని ఎస్పీ తెలిపారు. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారి ఫిర్యాదు మేరకు రామారెడ్డికి చెందిన పడిగల శ్రీనివాస్ పోసానిపేటకు చెందిన నారెడ్డి దశథర్ రెడ్డి,ఉప్పల్ కి చెందిన మాజీ సర్పంచ్ గంగారం,రామారెడ్డికి చెందిన బాలదేవ్ అంజయ్య,త్యాగాల మైపాల్ అన్నాలయ్య, రాజయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,నవంబర్20 (సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాల తో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో ఆయన శబరిమలకు వెళ్లారు. అయ్యప్పస్వామిని తోకల శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ పవిత్రత ఆచా రాలు సంప్రదాయాల ప్రకారం తోకల శ్రీనివాస్ రెడ్డి అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు.18 మెట్లెక్కి ఆలయ ఆచారాలు తాంత్రిక నియమాలకు నుగుణంగా స్వామి వారికి శ్రీనివాస్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను శ్రీనివాస్ రెడ్డికి శబరిమల ప్రధాన అర్చకుడు,ఇతర ఆలయ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అయ్యప్పస్వామి ఆశీస్సులు పొందాలనే ఆకాంక్షతో శబరిమలైకు వెళ్లామన్నారు.నియోజకవర్గం డివిజన్లోని ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.

## జల్ సంచయ్ జన్ భాగిదారి అవార్డు పొందిన కలెక్టర్,డిఆర్డిఓలకు అభినందనలు


జల సంరక్షణ చర్యలకు ప్రోత్సాహకంగా జిల్లాకు రెండు కోట్లు





**మందమర్రి,నవంబర్20 (సూర్యరేఖ)** నూతన ఆవిష్కరణలు,ప్రజా భాగస్వామ్యంతో నీటి సంరక్షణలో విశేష ఫలితాలు సాధించినందుకు కేంద్రం రెండు కోట్ల నగదు ప్రోత్సాహాన్ని జిల్లాకు అందించి, ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జల్ సంచయ్ జన్ భాగిదారి ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిఆర్డిఓ కిషన్,లను మాహత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది వారికి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కార్యదీక్ష,క్రమశిక్షణ ప్రజా సేవపట్ల నిజాయితీతో పనిచేసి జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చి ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న జిల్లాఅధికారులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్ కింద జిల్లాకు చేపట్టిన నీటి సంరక్షణ కార్యక్రమాల్లో జిల్లాలో నీటి వనరుల అభివృద్ధికి,చెరువుల పునరుద్ధరణకు గ్రామస్థాయిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ చేసిన కృషి రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిందని,కార్యదీక్ష, క్రమశిక్షణ ప్రజా సేవ పట్ల నిజాయితీతో పనిచేసే అధికారి అనే పేరును మరింత బలపరుచుకున్న కలెక్టర్ కుమార్ దీపక్ కు అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని,అందుకు కృషి చేసిన కలెక్టర్ డిఆర్డిఓలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాహత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది హెచ్ఆర్ రమేష్,ఏపీవో నవీన్,గంగాభవాని,ఈసీ అనిల్,ఏ.రాజమల్లు,సీఈవోలు,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈథ లింగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు నక్క రాజన్న,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఐతో అన్ని కంపెనీలపై ప్రభావం



కృత్రిమ మేధ (ఎఐ) విస్ఫోటనం చెందితే దాని ప్రభావం అన్ని కంపెనీలపై పడుతుందని గూగుల్ సంస్థకు చెందిన ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ హెచ్చరించారు. ప్రస్తుతం కొనసాగుతోన్న ఎఐ బూమ్‌లో హేతుబద్ధత లేదని.. అయినప్పటికీ రంగంలో పెట్టుబడులు పెరుగుతు న్నాయన్నారు. వాస్తవానికి ఎ కంపెనీ కూడా ఎఐ ప్రభావానికి లోనుకాకుండా ఉండలేదన్నారు. ఆ జాబితాలో తాము కూడా ఉంటామన్నారు. ఎఐ ద్వార సేకరించే సమాచారాన్ని గుడ్డిగా నమ్మవద్దని పిచారు సూచించారు. ఎఐ మోడల్స్ లోనూ పొరపాట్లు జరుగుతున్నాయన్నారు. కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చేందుకు చాలా వర్క్ చేస్తున్నామన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న ఏఐ విధానాలతో సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయ న్నారు. గూగుల్ ఎఐ తాజా మోడల్ జెమిని 3.0 కోసం టెకీ ప్రపంచం ఎదురు చూస్తోం దన్నారు. ఎఐ సెక్యూర్టీ గురించి కూడా పెట్టుబడి పెంచినట్లు పిచాయ్ తెలిపారు. ఏదైనా ఇమేజ్ ఏఐ ద్వారా వచ్చిందా లేదా అని తెలుసు కోవడానికి ఓపెన్ సోర్స్ టెక్నాలజీ అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి





**కల్వకుంట్ల కవితకు రాజేంద్రనగర్ జర్నలిస్టులు విజ్ఞప్తి..**

**రాజేంద్రనగర్,నవంబర్20(సూర్యరేఖ)** జర్నలిస్టులు ఎదురొంటున్న సమస్యలను పరిషరించాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను రాజేంద్రనగర్ జర్నలిస్టులు కలిశారు. ఇండ్లస్థలాలు,అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు,మహిళా జర్నలిస్టుల సమస్యలు,వేజ్‌బోర్డు అమలు,ప్రత్యేక రక్షణ చట్టం,రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకం, మీడియా అకాడమీ శిక్షణా తరగతులు తదితర సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ విషయమై ఆమె సానుకూలంగా స్పందించారు.ఆరోగ్య సమస్యలతో పాత్రికేయులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని, ఉద్యోగుల కోసం కొత్తగా తెచ్చే ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపచేసే విధంగా జర్నలిస్టుల తరపున ఒత్తిడి తేవాలని విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సూర్యకిరణ్, బాలసుబ్రమణ్యం బాలమురళీకృష్ణ,శ్రీకాంత్, దస్తగిరి గణేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేగాన్ని అరికట్టి..రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు





**మందమర్రి,నవంబర్20(సూర్యరేఖ)** వాహనాల వేగాన్ని అరికట్టి,ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు పట్టణంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై పోలీసులు,జాతీయ రహదారి అధికారులు వేగాన్ని తగ్గించే అడ్డంకులను ఏర్పాటు చేశారు.పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం జాతీయ రహదారి అధికారులు,పట్టణ పోలీసుల సంయుక్తంగా యాపల్,కేకే2 ఏరియాలలోని సర్వీస్ రోడ్లపై వాహనాలు అధిక వేగంతో నడవకుండా నెమ్మదిగా ప్రయాణించేలా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...ఇటీవల సంభవించిన వరుస పలు ప్రమాదాలలో పలువురు మృత్యువాత పడ్డ ఘటనల నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాశ్వత పరిష్కారంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని యాపల్ ఏరియాను రోడ్డు ప్రమాదాలకు 'బ్లాక్ స్పాట్' గా గుర్తించి తమ వంతు కృషిగా జాతీయ రహదారి అధికారులతో సమన్వయంతో రోడ్డు భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు.డ్రైవింగ్ చేసేవారు ఒక్క నిమిషం ఆలోచించాలని,మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని నెమ్మదిగా,సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు.అతివేగం ప్రమాదకరమని,రోడ్డు భద్రత నియమ నిబంధనలను వాహనదారులు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రమాదాల నివారణ కోసం పోలీసులు, జాతీయ రహదారి అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల యాపల్, అంగడి బజార్ ఏరియాలోని ప్రజలు ప్రయాణికులు హర్షాన్ని వ్యక్తం చేశారు.ప్రజల భద్రత పట్ల పోలీసులు చూపుతున్న నిబద్ధత, నిరంతర కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అబ్బాస్, పోలీస్ సిబ్బంది,జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడిని నివారించాలి





**మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ లో పరిధిలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరై కార్మికులకు దిశా నిర్దేశం చేశారు.పర్మినెంట్ చేసే వరకు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు.శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ)కార్మికులకు కనీస వేతనం రూ.35 వేలు,పెట్రోల్,కార్మికులకు ఉదయాన్నే హాజరు తీసుకోవడానికి ట్యాబ్ ఇవ్వాలని అన్నారు.కొన్ని దశాబ్దాల తరబడి విధులను నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదన్నారు. జీహెచ్ఎంసీలో కార్మికులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారన్నారు. సెంటర్ డివైడర్లకు పారిశుధ్య పనులు చేస్తున్న సమయంలో కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఒక ఎస్ఎఫ్ఏ చూసే ప్రాంతంలోని చెత్త ఒకే దగ్గర పాయింట్ డంపింగ్ చేయాలని,అధికారులు కార్మికులపై ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు.చాలా దూరం నుండి చెత్తను తీసుకురావడానికి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న క్యాజువల్ లీవులు సంవత్సరానికి 15 లీవులు నేటి వరకు కూడా అమలు చేయకపోవడం మరి దారుణమన్నారు. కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చులు రూ.30 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో కార్మికుడు ప్రమాదశావశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ కాకుండా జిహెచ్ఎంసి సంస్థ నుండి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు 60 సంవత్సరాలు నుంచి రిటైర్మెంట్ అవుతున్న కార్మికులకు రూ.10లక్షల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న సామాజిక వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలో పారిశుద్ధ్య,అన్ని విభాగాల విధులు చేస్తున్న కార్మికులు ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికుల నిజ వేతనాలు పెంచడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.దేశంలో రాష్ట్రంలోని రోజు రోజుకి విపరీతంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.పస్తులుండి సేవలందిస్తున్న కార్మికులను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం యూనియన్ మండల అధ్యక్షులు ఏ.రాజు ఈ.సాయిలు ఆర్.నరసింహ జి.రమేష్,డి.పెంటయ్య,అండాలు,అండాలు,లక్ష్మి,కమలమ్మ,మంగమ్మ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాజకీయ కక్ష సాధింపు

**మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి మరో చిల్లర డ్రామాకు ప్రయత్నిస్తున్నాడు ఇది ప్రజలు గమనిస్తున్నారు.కేటీఆర్‌పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందించిన హరీష్ రావు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నాడు.ఫార్ములా ఈ రేస్ పూర్తి పారదర్శకతతో జరిగింది దీనిపై కేసు పెట్టి కాంగ్రెస్ సర్కార్ రెండేళ్లుగా కోడిగుడ్డు పై ఈకలు పీకుతుంది.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు.కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం హరీష్ రావు అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు

కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు ను హైకోర్టు కొట్టివేసింది. పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చింది. ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే..అర్ధరాత్రి పోలీసులు బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసారు. అపపుఉ దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినలేదని బండి సంజయ్ ఆరోపించారు. ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించారని అన్నారు. అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగారు. తరువాత పోలీసులు అయనను బొమ్మల రామారం పోలీస్ స్టేషన్ లో ఉంచారు. బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణులు సంబురాలు జరిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించింది. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టని పార్టీ నేతలు అన్నారు. .

## ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం శుభాకాంక్షలు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యానగర్‌లోని చుక్కారామయ్య నివాసానికి వెళ్ళిన కేటీఆర్.. శాలువాతో సత్కరించారు. విద్యా ప్రదాత, తెలంగాణ పోరాటంలో, రాజకీయాల్లో దిక్సూచిగా తనదైన పాత్ర పోషించిన ఆయన 100వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మనందరికి ఎంతో స్పూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్దిన వ్యక్తి రామయ్య అన్నారు. ఐఐటీ అనగానే గుర్తుకొచ్చే తొలి పేరు, విద్య అంటే గుర్తుకొచ్చే మార్గదర్శి, సేవ అంటే గుర్తుకొచ్చే స్ఫూర్తి అంతా చుక్కా రామయ్యదే అని పేర్కొన్నారు.వేలాదిమంది విద్యార్థులను ఐఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థలకు పంపి దేశానికి అద్భుతమైన సేవ చేసిన గొప్ప విద్యావేత్త అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు అపారమైనవని, ఉన్నతమైన విద్యను గ్రామీణ విద్యార్థులకు చేరవేసిన గొప్ప కృషికి ఆయన నిలువెత్తు సాక్ష్యమని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐఐటీ పూర్తి చేసి ప్రపంచ దేశాల్లో స్థిరపడడానికి కారణం చుక్క రామయ్య అని కొనియాడారు. ఆయన ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి , కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్ చుక్క రామయ్యకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటాం

**కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**

**హైదరాబాద్ :** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అంశంపై వివరించారు. ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్టుగా దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని సెంట్రల్ మినిస్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో అవసరమైతే సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూర్తి స్థాయి అధ్యయనం జరిపిన తరువాత దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోంది

**బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఎసిబి విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై హరీశ్ రావు స్పందించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సిఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కెటిఆర్ అక్రమ కేసులు పెట్టారని, స్థానిక ఎన్నికల్లో రాజకీయలబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెటిఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హరీశ్ రావు పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల వల్లకాడులుగా మారిన గ్రామాలు

**కరీంనగర్ :** సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల గ్రామాలు వల్లకాడులుగా మారాయని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. బల్బులు పెట్టే వాళ్ళు లేరని, మురికి కాలువలు సాఫ్ చేసేవారు లేరని విమర్శించారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. ప్రజల అవసరాలను పట్టించుకునే నాధుడే లేడని, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఫర్ క్యాపిటా నిధులు ఎన్నికలు జరగకుంటే రావు అని, అవి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసి సమస్యలను పరిష్కరిస్తానని విశ్వాసం కల్పించే వారిని ఎన్నుకుంటారని తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ మందిని గెలిపించడానికి బిజెపి నాయకుడిగా తన ప్రయత్నం చేస్తున్నానని, బిల్లులు రాక సర్పంచులు, ఉపసర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బకాయిలన్నీ వెంటనే చెల్లించి పోటీ చేసే వారిలో విశ్వాసాన్ని నెలకొల్పాలని ఈటల డిమాండ్ చేశారు. మా నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనేది కొన్ని ఛానెల్స్, యూ ట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

## యాక్షన్ అవతార్‌లో నాగచైతన్య.. ఎన్‌సీ 24 బీటీఎస్ వీడియో చూస్తే గూస్‌బంప్స్ అంతే..!

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండుతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎన్‌సీ 24 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఎన్‌సీ 24 బీటీఎస్ మేకింగ్ వీడియోను విడుదల చేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నవంబర్ 23న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. నాగచైనత్య కెరీర్‌లో ఇదివరకెన్నడూ చేయని స్టంట్స్ చేయబోతున్నాడని బీటీఎస్ వీడియో చెప్పేస్తుంది. ఈ సినిమా కోసం కథలో చాలా కీలకమైన రంగురంగుల కోటను భారీ బడ్జెట్‌తో ప్రత్యేకంగా నిర్మించినట్టు అర్థమవుతోంది. ఈ కోట సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి.



## రచయిత హత్య నేపథ్యంలో అర్జున్ సర్జా 'మఫ్టీ పోలీస్'

ఐశ్వర్యా రాజేశ్ లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. ఈ పోలీస్ ఇన్వెస్టిగేషన్ మూవీ తెలుగులో 'మఫ్టీ ?ోలీస్' టైటిల్‌తో రేపు రిలీజ్ కానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో రూ?ందిన ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీలక్ష్మిజ్యోతి క్రియేషన్స్ ద్వారా ఏఎన్ బాలాజీ విడుదల చేస్తున్నారు. "ఒక రచయిత హత్య నేపథ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందింది. ఇటీవలి కాలంలో కొందరు పిల్లలకు ఇబ్బందిగా మారిన ఆటిజం వ్యాధి గురించి కూడా ఈ సినిమాలో చర్చించడం జరిగింది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది" అని చెప్పారు ఏఎన్ బాలాజీ.







## గ్లామర్ క్వీన్ ట్రెడిషనల్ లుక్

ప్రస్తుతం సోషల్ మీడియాలో హీరోయిన్స్ ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు. సినిమా అప్డేట్స్ షేర్ చేస్తుంటారు. అలాగే రోజూ క్రేజీ క్రేజీ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంటారు. గ్లామర్ మోడ్రన్ లుక్ లో అరాచకం సృష్టించడమే కాదు.. అప్పుడప్పుడు ట్రెడిషనల్ లుక్ లోనూ కట్టిపడేస్తుంటారు. తాజాగా ఓ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతోమంది హీరోయిన్స్ వస్తుంటారు. ఒకటి రెండు చిత్రాలతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న తారలు ఉన్నారు. మరికొందరు తొలి సినిమాతోనే భారీ డిజాస్టర్ ఖాతాలో వేసుకుంటారు. దీంతో ఆ తర్వాత ఊహించని విధంగా తెలుగు చిత్రాలకు దూరమవుతుంటారు. హిందీ, కన్నడ, మలయాళీ భాషలకు చెందిన అమ్మాయిలు తెలుగులో కథానాయికలుగా దూసుకుపోతుంటారు. పైన ఫోటోలో రాజకుమారిలా ముస్తాబైన ఈ హీరోయిన్ తెలుగు సినిమాతోనే నటిగా తెరంగేట్రం చేసింది. కానీ అందం, అభినయంతో మెప్పించినప్పటికీ అదృష్టం మాత్రం కలిసిరాలేదు. ఆమె నటించిన తొలి చిత్రం అట్టర్ ప్లాప్ అయ్యింది. దీంతో బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు .. అక్కడే బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ స్టార్ డమ్ సంపాదించుకుంది. ఈ అమ్మడు కుర్రవాళ్ల హాట్ ఫేవరేట్. తెలుగులో కేవలం రెండు సినిమాల్లో నటించింది. ఫస్ట్ మూవీ అట్టర్ ప్లాప్ కాగా.. సెకండ్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. అయినప్పటికీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.3 కోట్ల వరకు వసూలు చేస్తుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ దిశా పటానీ. తెలుగులో లోఫర్ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. వరుణ్ తేజ్ నటించిన ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. దీంతో హిందీలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే బిజీ అయ్యింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ జోడిగా కల్కి చిత్రంలో నటించింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. కల్కి సినిమా దాదాపు 1000 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇటీవల సూర్య జోడిగా కంగువ చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడు చీరకట్టులో మరింత అందంగా మెరిచింది.

## ఆ విమర్శలు చాలా వేదనకు గురిచేస్తున్నాయి: కయాదు లోహర్



నటీనటులు ప్రశంసలనే కాదు విమర్శలను ఎదుర్కోక తప్పదు. అలా అభినందనలకు ఉప్పొంగేవారు, విమర్శలను మాత్రం తట్టుకోలేరు. ఇది వాస్తవం. ఇప్పుడు నటి కయాదు లోహర్ పరిస్థితి కూడూ ఇలాంటిదే. 2021లో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు కన్నడం, మలయాళం, తెలుగు, మరాఠీ, బెంగాలీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా నాయకిగా పేరు తెచ్చుకుంటున్నారు. అయితే తమిళంలో నటించిన డ్రాగన్ చిత్రానికి ముందు ఈ భామకు అంత పేరు లేదు. ఎప్పుడైతే ప్రదీప్ రంగనాథ్‌తో డ్రాగన్ చిత్రంలో నటించారో అప్పటి నుంచి ఒక్క సారిగా స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. కాగా ఇటీవల ఒక నటి బరువుపై జరిగిన చర్చలో తలదూర్చిన కయా దు లోహర్‌పై కూడా విమర్శలు రావడం మొదలెట్టాయి. దీంతో తనను టార్గెట్ చేస్తున్నారని ఈ అమ్మడు వాపోతున్నారు. దీని గురించి కయాదు లోహర్ ఓ యూట్యూట్ ఛానల్‌కు ఇచ్చిన భేటీలో తన గురించి జరుగుతున్న విమర్శలు చాలా వేదనకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక సంప్రదాయబద్ధమైన కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిని తానని అన్నారు. తన గురించి వెనుక విమర్శించినా బాధపడకపోయినా అది తనను వేధిస్తూనే ఉంటుందన్నారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాగా ప్రస్తుతం ఈ భామ తమిళంలో నటుడు అధర్వకు జంటగా నటిస్తున్న ఇదయం మురళి అనే చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. అదే విధంగా జీవీ ప్రకాశ్‌కు జంటగా ఆమ్మార్టల్ అనే చిత్రం నిర్మాణ దశలో ఉంది. కాగా నటుడు శింబు సరసన ఒక చిత్రంలో నటించనున్నారు.అదే విధంగా నటుడు దనుష్‌కు జంటగా నటించనున్న చిత్రానికి లబ్బర్ బంతు చిత్రం ఫేమ్ తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నారు. వీటితో పాటూ కన్నడం, తెలుగు, మలయాళం భాషల్లోనూ ఒక్కో చిత్రంలో నటిస్తున్నారు.

## సినిమాలో ఆంధ్ర కింగ్ నేను కాదు.. ఉపేంద్ర షాకింగ్ ట్విస్ట్



టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రామ్ టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో రామ్ అండ్ ఉపేంద్ర టీం ప్రమోషనల్ ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది.రియల్ ఆంధ్ర కింగ్ ఎవరనే దానిపై వస్తున్న పుకార్లపై ఉపేంద్ర స్పష్టత ఇచ్చాడు. 'ఆంధ్ర కింగ్ నేను కాదు. రామ్ పోతినేని కూడా కాదు. సినిమాలో మరో వ్యక్తి ఉన్నాడు అతడే నిజమైన ఆంధ్ర కింగ్..' అని చెప్పాడు ఉపేంద్ర. సినిమాలో ఆంధ్ర కింగ్ అంటే ఉపేంద్రనే అని ఇప్పటిదాకా ఫిక్సయిన వారికి.. ఈ కన్నడ స్టార్ యాక్టర్ చేసిన తాజా కామెంట్స్ క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఇంతకీ ఆ మూడో వ్యక్తి ఎవరని తెగ ఆలోచించడం మొదలుపెట్టేశారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరనేది మాత్రం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ట్విస్ట్‌తో మేకర్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నారు. ఈ చిత్రంలో సూర్యకుమార్ అభిమాని పాత్రలో రామ్ నయా అవతార్‌లో కనిపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీలో రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైవత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



## ఓటీటీకి తెలుగు ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ సిరీస్.. ఎక్కడ చూడాలంటే?

ఓటీటీ ప్రియులను అలరించేందుకు మరో సరికొత్త ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ వచ్చేస్తోంది. టాలీవుడ్‌లో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్. ఈ వెబ్ సిరీస్‌కు జస్విని దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ రివీల్ చేశారు. ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్ సిరీస్ వచ్చేనెల 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఆహాలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ప్రతి శుక్రవారం కొత్త ఎపిసోడ్ ప్రసారం కానుందని తెలిపారు. తెలుగుతో పాటు తమిళంలోనూ అందుబాటులో ఉండనుంది. కాగా.. ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో అశ్విన్, శ్రీతు, గురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ టీజర్ చూస్తే ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే హత్యల నేపథ్యంలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,